విశాలాంధ్ర
→ విశాఖపట్నం
→ అనకాపల్లి
→ అల్లూరి సీతారామరాజు

అరకు అసెంబ్లీ కన్వీనర్, అడ్వైజర్ కమిటీగా ధర్మరాజు

విశాలాంధ్ర - అరకులోయ : అల్లూరి జిల్లా మన్యం అరకు నియోజక వర్గంలో బిజెపి పార్టీ అరకు అసెంబ్లీ కన్వీనర్ గా, అల్లూరి జిల్లా అడ్వైజర్ కమిటీ మెంబర్ గా బిసోయి ధర్మరాజును బిజెపి అధిష్టానం, కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ నియ మించారు, అలాగే నెహ్రూ యువ కేంద్ర సంఘటన ఎన్ వై కే ఎస్ అల్లూరి జిల్లా అడ్వైజరి కమిటీ మెంబర్ గా కూడా ధర్మరాజును, నియమిస్తూ కేంద్ర క్రీడా శాఖ మంత్రి అనురాగ్ సింగ్ ఠాకూర్ ఉత్తర్వులు జారీ చేసినట్టు మంగళవారం ఒక పత్రిక ప్రకటన తెలిపారు, ఈ సందర్భంగా నియమితులైన ఆయనను ధర్మరాజును అరకులోయలో బిజెపి మండల అధ్యక్షులడు స్వాభి రామచందర్ అధ్వర్యంలో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా ధర్మరాజు మాట్లాడుతూ జిల్లా అడ్వైజరీ మెంబర్ గా తన సేవలను గిరిజన ప్రాంత యువకుల కోసం నిరంతరం కృషి చేస్తానని ఆయన కొనియాడారు. అలాగే గిరిజన ప్రాంతం యొక్క క్రీడా స్ఫూర్తి కలిగిన యువకుల కొరకు కేంద్ర ప్రభుత్వం నుంచి రావలసిన సహాయ సహకారాలను అందే విధంగా తన సలహాలను కేంద్ర ప్రభుత్వానికి తెలియజేయాజేసి క్రీడా రంగంలో ఉన్న యువకులకు హామీ ఇచ్చారు .బిజెపి ప్రభుత్వాన్ని కేంద్రంలో మరోసారి మెజారిటీతో గెలిపించడానికి పార్టీ కార్యకర్తలు కృషి చేయాలని వారు ఈ సంద ర్భంగా తెలియ జేశారు. అరకు నియోజకవర్గంలో బిజెపి పార్టీ బలోపేతం చేయడానికి సమిష్టిగా పార్టీ నాయకులు కార్యకర్తలు కలిసి ముందుకు రావాలని వారు విజ్ఞప్తి చేశారు, నెహ్రూ యువజన సంఘంటన్ ద్వారా గిరి యువతకు అన్ని రంగాల్లో ప్రోత్సహించడానికి కేంద్ర ప్రభుత్వం కృషి చేస్తుందని, ఏజెన్సీ గిరి యువతకు క్రీడ రంగంలో బిజెపి కేంద్ర ప్రభుత్వం ప్రోత్సహిస్తుందని వారు స్పష్టం చేశారు, ఈ కార్యక్రమంలో బిజెపి సోషల్ మీడియా అసెంబ్లీ కన్వీనర్ బలరాం,సద్దు, నాయుడు బలభద్ర, యువకులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

జనసేన ఉత్తరాంధ్ర వ్యవహారాల ముఖ్య ప్రతినిధిగా సుందరపు సతీష్ కుమార్

విశాలాంధ్ర - పీఎంపాలేం : జనసేన పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాల వ్యవహారాల ముఖ్య ప్రతినిధిగా సుందరపు సతీష్ కుమార్ ను ఆ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ నియమించినట్లు ఒక ప్రకటన లో తెలిపారు. జనసేన పార్టీ ఉత్తరాంధ్ర జిల్లాలపై ప్రత్యేక శ్రద్ధ కనబరిచిన నేపథ్యంలో ఈ ప్రాంత నాయకత్వానికి ముఖ్య పదవులు అప్పగిస్తూ పార్టీ బలోపేతానికి ప్రయత్నం చేస్తుంది అందులో భాగంగానే సతీష్ కుమార్ ను ముఖ్య ప్రతినిధిగా నియమించడంపై ఉత్తరాంధ్ర జిల్లాల జనసేన నాయకులు హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా సతీష్ కుమార్ మాట్లాడుతూ పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ తనపై ఉంచిన నమ్మకాన్ని పార్టీ బలోపేతానికి మరింతగా కృషి చేస్తానని ఉత్తరాంధ్ర జిల్లాల్లో రానున్న ఎన్నికల్లో జనసేన గెలుపు కోసం అవిశ్రాంతంగా పనిచేస్తానని తెలిపారు.

దివ్యాంగు బాలల కొరకు అవగాహన

విశాలాంధ్ర - గంగవరం : అల్లూరు జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఏజెన్సీ మండలాల్లో దివ్యాంగుల బాలల తల్లిదండ్రులకి అవ గాహన కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు దివ్యాంగ సంక్షేమ శాఖ అడిషనల్ డైరెక్టర్ మాధవి తెలిపారు. మంగళవారం గంగవరం మండల పరిషత్ కార్యాలయంలో ఎంపీడీవో శ్రీనివా సులు ఆధ్వర్యంలో నిర్వహించిన సదస్సులో పాల్గొన్నారు. దివ్యాంగ బాలల ఆరోగ్య పరి స్థితిని వారి అవసరాలను గుర్తించి జిల్లా కలెక్టర్ నివేదిస్తామని తెలిపారు. సదస్సులో ఈ సదస్సులో ఎంపీడీవో శ్రీనివాసులు సిడిపిఓ లక్ష్మి పిహెచ్సి డాక్టర్ భావన 2 మల్లేశ్వరరావు, ప్రసాద్ ఐ హాస్పిటల్ కంటి వైద్యులు నవ్య శ్రీ, రీహాబిలిటేషన్ స్పెషలిస్ట్ ఆర్తి, ఏబీఎఫ్ హేమ మాధురి పంచాయతీ కార్యదర్శులు పాల్గొన్నారు.

సచివాలయాలను సందర్శించిన ఎంపీడీవో శైలజ

విశాలాంధ్ర - పద్మనాభం : మండలంలో రెడ్డిపల్లి, తునివలస, నేరెళ్లవలస సచివాలయాలను మంగళవారం పద్మనాభం ఎంపీడీవో బి.శైలజ సందర్శించారు. ఈ సచివాలయాలలో హౌస్ సైట్ రిజిస్ట్రేషన్లు ఆరోగ్యశ్రీ కార్డుల పంపిణీ క్యాస్ట్ సర్వే మొదలైన విషయాలపై సంబంధిత పంచాయతీ సెక్రెటరీ సచివాలయ సిబ్బంది మరియు వాలంటీర్లతో చర్చించి వారికి తగిన సూచనలు సలహాలు తెలిపారు తుని వలస సచివాలయం పరిధిలో జరుగుతున్న జగనన్న ఆరోగ్య సురక్ష 2 కార్యక్రమంలో కూడా ఎంపీడీవో పాల్గొన్నారు.

అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తు ఆహ్వానం

విశాలాంధ్ర - పెందుర్తి : మండలం లోని పలు గ్రామాల్లో అంగన్వాడీ ఆయా పోస్టులకు దరఖాస్తుల ఆహ్వానిస్తున్నట్లు ఐసిడిఎస్ ప్రాజెక్ట్ అధికారి నీలవేణి ఓ ప్రకటనలో కోరారు. గొరపల్లి ఎస్టీ ఆయా, సరిపల్లి బిసి (డి) ఆయా ,97వార్డు నరవవాని పాలెం (ఒసి) ఆయా పోస్టులకు దరఖాస్తు ఆహ్వానిస్తున్నట్లు తెలిపారు. ఈనెల15 లోగా అర్హత గల అభ్యర్థులు దరఖాస్తు చేసుకోవాలని, ఇతర వివరాలకు ఈదిగువ ఫోన్ నెంబర్ 9491051550 ను సంప్రదించవలసినదిగా ఐసిడిఎస్ పిడి కోరారు.

ఘనంగా కొణతాల శ్రీనివాసరావు జన్మదిన వేడుకలు

విశాలాంధ్ర - యస్.రాయవరం : వైయస్సార్ పార్టీ అనకాపల్లి జిల్లా కార్యదర్శి కొణతాల శ్రీనివాసరావు పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించారు. మండల కేంద్రం ఎస్ రాయవరంలో ప్రత్యేక కార్యక్రమం ఏర్పాటు చేయగా కొణతాల శ్రీనివాసరావు కేక్ కట్ చేయడం జరిగింది. అనంతరం ఆయన సేవలను గురించి పలువురు నాయకులు వివరించారు. ఈ కార్యక్రమంలో వైసిపి మండల అధ్యక్షుడు బొలిశెట్టి గోవిందరావు, జడ్పిటిసి కాకర దేవి, ఎంపీపీ కోన లోవ లక్ష్మి, వైస్. ఎంపీపీ చోడిపల్లి అప్పన్న, మండల సర్పంచ్ల సంఘం అధ్యక్షులు కర్రీ సత్యనారాయణ, వైసిపి సీనియర్ నాయకులు మధువర్మ, పుట్టా సుధాకర్, మండల వైసీపీ యూత్ అధ్యక్షుడు వెంకటరాజు, సర్పంచులు, ఎంపీటీసీలు, పార్టీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

సిఆర్పిఎఫ్ ఆధ్వర్యంలో సివిక్ యాక్షన్ ప్రోగ్రాం...

విశాలాంధ్ర - చింతూరు : సివిక్ యాక్షన్ కార్యక్రమంలో భాగంగా పీఎస్ చింతూరు పరిధిలోని ఏడుగురాళ్లపల్లిలో సి ఆర్పిఎఫ్.ఎఫ్ / 141 బి యన్ ఆధ్వర్యంలో గ్రామస్తులు, పాఠశాల విద్యార్థుల మధ్య వాలీబాల్ మ్యాచ్ నిర్వహించారు. సోమ వారం (ఏ యన్)న 141 బి యన్ సిఆర్పిఎఫ్ సెకండ్-ఇన్-కమాండ్ శ్రీమతి ప్రీత సి ఈ మ్యాచ్ ను ప్రారంభించారు. మద్దిగూడెం హైస్కూల్ హెడ్ మాస్టర్ బి. చిన్నబాబు, చుట్టుపక్కల ప్రాంతాల గ్రామస్తులు / విద్యార్థులు మరియు 141 బిఎన్, సిఆర్పిఎఫ్ అధికారులు పురుషులు ఈ రెండు జట్లు పూర్తి ఉత్సాహంతో ఆడారు. ఈ మ్యాచ్లో చివరకు సాధించింది. జట్టు విజయం. సాధించారు. ముగింపు కార్యక్రమంలో, ముఖ్య అతిథి యస్ హెచ్. రితేష్ ఠాకూర్, కమాండెంట్, 141 బి యన్, సిఆర్పిఎఫ్. జట్ల విజేతలు, రన్నర్లకు ట్రోఫీలు, బహుమతులు, సర్టిఫికేట్లను పంపిణీ చేశారు, గేమ్ లోని జట్టు సభ్యులతో ముచ్చటించారు. విద్యార్థులకు దేశ అంతర్గత భద్రతలో సిఆర్పిఎఫ్ల పాత్ర, ప్రాముఖ్యత గురించి వారికి వివరించి యువతను చైతన్య పరిచారు.

కారా కథలు పుస్తకం ఆవిష్కరణ

విశాలాంధ్ర - విశాఖ : ఆచార్య వెలమల సిమ్మన్న రాసిన కారా కథలు - సామాజిక వాస్తవికత అనే గ్రంథాన్ని ఆకాశవాణి విశాఖ పట్నం కార్యక్రమాల విభాగా ధిపతి పి.వి.రాంగోపాల్ ఆకాశవాణి విశాఖపట్నం కేంద్రంలో మంగళవారం ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ కారా కథల వైవిధ్యాన్ని విశిష్టతను వివరించారు. కారా రాసిన సంకల్పం కథ చాలా గొప్పదని కొనియాడారు. ఆచార్య సిమ్మన్న ఈ గ్రంథాన్ని ఆకాశవాణి విశాఖ పట్నం పూర్వ ఎనౌన్సర్ డాక్టర్ కానేటి మధుసూధన్కి అంకితం ఇచ్చారు. మధుసూధన్ మాట్లాడుతూ కారా సుప్రసిద్ధ కథకులని ప్రశంసించారు. ఆచార్య సిమ్మన్నకు కృతజ్ఞతలు తెలియజేశారు. గ్రంథకర్త సిమ్మన్న మాట్లాడుతూ కారా కథల గొప్పతనాన్ని వివరించారు. ఈ సభలో ముఖ్య అతిథిగా ఆంధ్ర విశ్వ కళాపరిషత్ తెలుగు విభాగం పూర్వ విశ్రాంతి ఆచార్యులు ఆచార్య కొండపల్లి సుదర్శన్ రాజు మాట్లాడుతూ సిమ్మన్న అనేక రచనలు రాసి తెలుగు సాహిత్యాన్ని సుసంపన్నం చేశారని కొనియాడారు. విశిష్ట అతిథిగా ఆకాశవాణి విశాఖపట్నం సీనియర్ ఎనౌన్సర్ డాక్టర్ బండి సత్యనారాయణ మాట్లాడుతూ సిమ్మన్న ఇంకా మంచి గ్రంథాలు రాసి విద్యార్థులకు, పరిశోధకులకు ఆచార్యులకు ఉపయోగపడాలని అన్నారు. మరో ఆత్మీయత అతిథి (విశాఖ సంస్కృతి మాస పత్రిక సంపాదకులు) శిరేల సన్యాసిరావు, మధులను సిమ్మన్నను అభినందించారు. ఇంకా ఈ సభలో రాంభట్ల నృసింహ శర్మ, డాక్టర్ మోకా ప్రతాప్, బేత రామ సూర్య ప్రకాష్, ఎన్. సుధాకర్ రెడ్డి మొదలైనవారు పాల్గొన్నారు.

ఢిల్లీ ధర్నాకు తరలిన ఉక్కు కార్మిక వర్గం

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : కూర్మన్నపాలెం : ఉక్కు కర్మాగారం ప్రైవేటీకరణ కు వ్యతిరేకంగా న్యూ ఢిల్లీలో 7, 8 తేదీలలో జరిగే ధర్నాకు ఉక్కు కార్మిక వర్గం తరలి వెళ్ళింది. దువ్వాడ రైల్వే స్టేషన్లో మంగళ వారం స్టీల్ ఏ.ఐ.టి.యూసి అధ్యక్షుడు కె.ఎస్ఎన్.రావు జెండా ఊపి ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ విశాఖ ఉక్కు కర్మా గారం పరిరక్షణ కోసం ఢిల్లీలో ధర్నా నిర్వహిస్తున్నామని అన్నారు. ఢిల్లీకి బయలు దేరిన వారిలో ఏ.ఐ.టి యూసి నాయకులు కె రాజ బాబు, చీకటి శ్రీనివాస్, అట్లూరి శివరామ కృష్ణ, నాగ బాబు. మహా లక్ష్మి నాయుడు, బి.ఎం నాయుడు, రామచంద్ర రాజు తదితరులు పాల్గొన్నారు.

రాజా సాగి సత్యనారాయణ రాజుకు బెస్ట్ బయోపిక్ ప్రొడ్యూసర్ అవార్డ్

విశాలాంధ్ర - పద్మనాభం : ఇండియన్ ఫిల్మ్ మేకర్స్ అసోసియేషన్ ఆధ్వర్యంలో తిరుపతిలో నిర్వహించిన ఇంటర్నేషనల్ ఫిల్మ్ ఫెస్టివల్ ఆఫ్ ఆంధ్ర ప్రదేశ్ అవార్డు పురస్కరాల ప్రధానోత్సవం లో భాగంగా అల్లూరి సీతారామరాజు జీవిత చరిత్రను అల్లూరి సీతారామరాజు జీవితంలో జరిగిన సంఘటన వాస ్తవాలకు దగ్గరగా ఒక్కడే వీరుడు అల్లూరి సీతారామరాజు అనే చిత్రాన్ని నిర్మించి సూపర్ హిట్ ను సొంతం చేసుకొని బెస్ట్ బయోపిక్ ప్రొడ్యూస్ అవార్డు ను విశాఖపట్నం జిల్లా పాండురంగీ గ్రామ వాస్తవ్యులైన రాజా సాగి సత్యనారాయణ రాజుకు ఇచ్చుట జరిగినది అవార్డు అందుకున్న సందర్భంగా శ్రీ సీతారామరాజు సేవా కమిటీ మరియు ఫౌండేషన్ సభ్యులు ప్రత్యేక అభినందనలు తెలిపారు. పాండ్రంగి గ్రామంలో యువత గ్రామస్తులు ,బెస్ట్ బయోపిక్ ప్రొడ్యూసర్ అవార్డ్ అవార్డు అందుకున్న సందర్భంగా రాజా సాగి సత్యనారాయణ రాజు కు కేరింతలతో ప్రత్యేక అభినందనలు తెలిపారు.

మినీ గురుకులం హెచ్ఎం సరెండర్

ఐటీడీఏ పీవో వి.అభిషేక్ ఆదేశాలు జారీ

విశాలాంధ్ర - పెదబయలు : మండలంలోని గొమంగి మిని గురుకులం ప్రధానోపాధ్యాయురాలు విచంద్రకళను ఐటీడీఏకు సరెండర్ చేయాలని ఐటిడిఎ ప్రాజెక్టు అధికారి వి.అభిషేక్ గురుకులం అధికారులను ఆదే శించారు మంగళవారం మండల ంలో పర్యటనలో భాగంగా గోమంగి మినీ గురుకులం, ప్రాథమిక వైద్యశాలను సందర్శించారు. మినీ గురుకులం ప్రధానోపాధ్యాయురాలు వి .చంద్రకళ విధులకు హాజరు కావడం లేదని గుర్తించి సోకాజ్ నోటీస్ జారీ చేసి సరెండర్ చేయాలని ఆదేశించారు. గురుకులంలో మెనూ అమలపై విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ప్రభుత్వ%శీ% నిర్దేశించిన మెనూను సక్రమంగా అమలు చేయాలని ఆదేశించారు. గురుకులంలో ఒకటో తరగతి విద్యార్థులకు తెలుగు పాఠ్యాంశం, ఏడవ తరగతి విద్యార్థులకు సాంఘిక శాస్త్రం, ఆరో తరగతి విద్యార్థులకు గణిత శాస్త్రాలను బోధించారు. విద్యార్థుల విద్యా ప్రమాణాలను మెరుగుపరచాలని ఉపాధ్యాయులకు సూచించారు. అనంతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని తనిఖీ చేశారు. వైద్య సేవలపై ఆరా తీశారు. ఆసుపత్రి రికార్డులు, మందుల నిలువలపై అడిగి తెలుసుకున్నారు. ఆసుపత్రికి వచ్చే గిరిజనులకు మెరుగైన వైద్యం అందించాలని వైద్యాధికారులకు సూచించారు.

ఎన్ఏడి ఫ్లైఓవర్ మీద అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేయాలి

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : ఎన్ఏడి ఫ్లై ఓవర్ కూడలిలో అంబేద్కర్ విగ్రహాన్ని ఏర్పాటు చేయాలని దళిత సంఘాల నేతలు డిమాండ్ చేశారు.వివిధ దళిత సంఘాల ప్రతినిధులు మంగళవారం జీవీఎంసీ కమిషనర్, మేయర్లను కలిసి వినతి పత్రం ఇవ్వాలని వచ్చారు. ఎవరూ అందుబాటులో లేకపోవడంతో డిప్యూటీ మేయర్లు జిఎన్.శ్రీధర్ , సతీష్ లకు వినతి పత్రం సమర్పించారు.ఈ సందర్భంగా అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ ప్రధాన కార్యదర్శి జే వి ప్రభాకర్ మాట్లాడుతూ గత ఐదేళ్లుగా ఎన్ఏడి కూడలి వద్ద ఉన్న అంబేద్కర్ విగ్రహాన్ని ఫ్లైఓవర్ మధ్యలో ఏర్పాటు చేయాలని కోరుతున్నామన్నారు.ప్రభుత్వానికి అనేక సార్లు విజ్ఞప్తి చేశామని, మంత్రుల దృష్టి కి కూడా తీసుకువెళ్లాము అన్నారు.జీవిఎంసి కౌన్సిల్ లో కూడా తీర్మానం చేశారని తెలిపారు. తాము ఏర్పాటు చేసిన విగ్రహాన్ని తొలగించే ప్రయత్నం చేస్తున్నారని ఆరోపించారు. విగ్రహాన్ని తొలగిస్తే దళిత బహుజన మనోభావాలు దెబ్బతింటాయని , దళితులందరి కోరిక అన్నారు. రాష్ట్ర ప్రభుత్వం దీనిపై దృష్టి సారించి అంబేద్కర్ విగ్రహం ఏర్పాటుకు నిర్ణయం తీసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో అంబేద్కర్ మెమోరియల్ సొసైటీ అధ్యక్షులు బొడ్డు కళ్యాణరావు ,కొత్తపల్లి వెంకటరమణ ,చిరంజీవి, రాంబాబు డిహెచ్ పీఎస్, భీమ్ సేన వార్ ప్రతినిధులు వేమన, రాజేంద్ర, సుధాకర్ తదితరులు పాల్గొన్నారు.

రోడ్డు ప్రమాదంలో ఇద్దరు యువకులు మృతి



విశాలాంధ్ర - పీఎంపాలేం : రోడ్డు ప్రమాదంలో పెదవాల్తేరు కు చెందిన ఇద్దరు యువకులు అక్కడ కక్కడే మృతి చెం దారు. స్థానిక పిఎం పాలెం పోలీసు అధికారులు తెలిపిన వివరాల ప్రకారం విశాఖ నగరంలో పేద వాల్తేర్ కు చెందిన నలుగురు యువకులు విజయనగరం పైడి తల్లమ్మ గుడి వెళ్ళి అమ్మవారిని దర్శించుకుని తిరిగి నగరానికి. వస్తున సమయంలో ఒక బైక్ పై మణి,నిరంజన్, మరో బైకు పైన రాజేష్ గౌతం వస్తున్నారు. జీవీఎంసీ 5వార్డు పరిది బోరవాని పాలెం జాతీయ రహదారి పై గెదె అడ్డురావటం తో కుడివైపుకు తుళ్ళి పడటం తో అటుగా వస్తున్న గ్యాస్ లోడుతో వస్తున్న లారీ ఢీకోనటం తో మణి,నిరంజన్ అక్కడిక్కడె మృతి చెందారు.మణి హానుమంతు వాక ఐటిఐ లో నిరంజన్ ఎంవిపి లో డిగ్రి చదువుతున్నారు.వారితో వచ్చిన తన స్నెహితులు కళ్ళ ఎదుట ఇలా జరగటం చూసి కన్నిళ్ళు అపుకోలేక పోయారు.ట్రాఫిక్ జాం అవ్వటం తో స్దానిక ట్రాఫిక్ పోలిసులు క్లియర్ చేసారు. మృతదెహాలను కెజిహెచ్ కి తరలించారు. నలగురు స్నెహితులది పెదవాల్తేరు నీలాపు వారి విదిగా తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు పోలీస్ లు తెలిపారు.

పేద ప్రజలకు మెరుగైన వైద్య సదుపాయాలు

విశాలాంధ్ర - అచ్యుతాపురం : పేద ప్రజలకు అందుబాటులో మెరుగైన వైద్య సదు పాయాలు కల్పించాలనే ఉద్దేశంతో సీఎం జగన్ మోహన్ రెడ్డి ఫ్యామిలీ డాక్టర్ విధానాన్ని అమలు చేస్తున్నారని భోగాపురం సర్పంచ్ లాలం లక్ష్మిపైడికొండ అన్నారు. మంగళవారం మండలంలో భోగాపురం గ్రామంలో ఫ్యామిలీ డాక్టర్ కార్యక్రమంలో భాగంగా వైద్య శిబిరం నిర్వహించారు. ఈ వైద్య శిబిరంలో పిహెచ్ సి వైద్యాధికారిణి కే.స్వరూప ప్రజలకు వైద్య పరీక్షలు నిర్వహించి మందులు అందజేశారు . ఈ కార్యక్రమంలో ఆరోగ్య సహాయకులు లండ అప్పలకొండ , వైద్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు .

చంద్రబాబు సభకు వచ్చి వ్యక్తి మృతి

విశాలాంధ్ర - కే కోటపాడు : చంద్రబాబు సభ చూడడానికి వచ్చిన వ్యక్తి మృతి చెందిన సంఘటన ఇక్కడ జరిగింది. ఈ మండలం గుండు పాలెం గ్రామంలో సోమవారం రా కదిలిరా సభ ఏర్పాటు చేసిన సంగతి తెలిసిందే. అనకాపల్లి దరి సుందరయ్య పేటకు చెందిన లారీ డ్రైవర్ బొద్దపు శ్రీను 35 ఈ సభ చూడడానికి వచ్చి కొద్ది దూరంలో స్పృహ తప్పి పడిపోయాడు. అర్ధరాత్రి సమయంలో స్టేజి సామాన్లు లిఫ్ట్ చేస్తున్న సిబ్బంది చూసి 108 అంబులెన్స్కు కాల్ చేశారు. అప్పటికే మృతి చెందినట్లు అంబులెన్స్ సిబ్బంది తెలిపారు. కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు కే కోటపాడు ఎస్సై తెలిపారు.

'భారత్ రైస్' పథకం పట్ల హర్షం

విశాలాంధ్ర - గాజువాక : భారత దేశంలో "భారత్ రైస్" పథకాన్ని కేంద్ర పౌర సరపరాల శాఖా మంత్రి పీయూష్ గోయల్ నేడు ఢిల్లీ కర్తవ్యపథ్ నుంచి ప్రారంభించినందుకు ప్రధాని మోదీకి ఏపీ బీజేపీ మీడియా కోర్డినేటర్, జిల్లా అధికార ప్రతినిధి వెన్నా శ్రీరామమూర్తి ఒక ప్రకటనలో ధన్యవాదాలు తెలియజేసారు. దేశంలో బియ్యం ధరలు పెరిగాయని ఆందోళన చెందుతున్న మధ్యతరగతి ప్రజలకు ఊరట కలిగే విధంగా మోదీ ప్రభుత్వం రూ.29 లకే "భారత్ రైస్" ను,వచ్చే వారం నుంచి రిటైల్ మార్కెట్ లో విక్రయానికి అందుబాటులో ఉంచే విధంగా ఏర్పాట్లు చేస్తున్నా రన్నారు. భారత్ రైస్ ప్రస్తుతం 5,10 కిలోల ప్యాకెట్లలో అందుబాటులో ఉంటుందన్నారు. ధరల నియంత్రణలో భాగంగా కేంద్ర ప్రభుత్వం ఈ చర్యలు చేపట్టిందని ఆయన వెల్లడించారు. భారత ఆహార సంస్థ నుంచి సేకరించిన 5 లక్షల టన్నుల బియ్యాన్ని, ప్రభుత్వం నేషనల్ అగ్రికల్చరల్ కో ఆపరేటివ్ మార్కెటింగ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ,నేషనల్ కన్స్యూమర్ కోఆపరేటివ్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా , సెంట్రల్ స్టోర్ల ద్వారా, రెండు సహకార సంఘాల ద్వారా రిటైల్ మార్కెట్ లో సబ్సిడీ తో కూడిన 'భారత్ రైస్' లభ్యమవుతుందన్నారు. అలాగే గోధుములు (అట్ట) కిలో రూ 27.50,పప్పులు (సెన దాల్) కిలో రూ.60 లకు విక్రయించే విధంగా అవే సంస్థలు ద్వారా సరపరా ఉంటుందని వెన్నా శ్రీరామమూర్తి పేర్కొన్నారు. ఈ సందర్భంగా భారత ప్రధాని నరేంద్ర మోదీకి ఆయన కృతజ్ఞతలు తెలియజేసారు.

ముఖ్యమంత్రి ఆదేశాల మేరకు ఆర్డీఓ పరిశీలన

విశాలాంధ్ర - గోపాలపట్నం : గ్రేటర్ విశాఖ 91, 92 వార్డులలో ఆర్డీవో గారితో జీవీఎంసీ కోఆప్షన్ మెంబర్ బెహరా భాస్కరరావు గారు పర్యటించారు. ఈ మేరకు పశ్చిమ నియోజకవర్గం సమన్వయకర్త ఆదారి ఆనంద్ కుమార్ వెంకటాపురం 5 మదాల దగ్గర రోడ్డు వేయుటకు, శ్రీరామ్ నగర్ డ్రైనేజీ నిర్మించుటకు, బాజీ జంక్షన్ అంబేద్కర్ విగ్రహం దగ్గర నుండి స్మశానం వరకు రోడ్డు వేయుటకు, పాత గోపాలపట్నం జువాలమ్మ కాలనీ లో నివసిస్తున్న ప్రజలు ఇళ్లకు ఎటువంటి ఇబ్బంది కలగకుండా ఉండుటకు ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి రిప్రజెంటేషన్ చేయగా ముఖ్యమంత్రి ఆర్డీవో సమస్యలపై పరిశీలించుటకు ఆదేశాలు జారీ చేశారు. ఈ సంద ర్భంగా బెహరా భాస్కరరావు ఆర్డీవోవార్డులలో పరిశీలించారు. ఈ సందర్భంగా ఆర్డీవో సమస్యలను త్వరగా పరిష్కరిస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో 91 వ వార్డు అధ్యక్షులు గునిశెట్టి శ్రీనివాసరావు, 92 వ వార్డు అధ్యక్షులు గొర్లే అప్పలస్వామి నాయుడు, గేదెల మురళీకృష్ణ, కంపర కోటేశ్వరరావు, పిఎస్ రాజు, బల్లంకి వెంకట్రావు, ధవళ మోహన్, కరణం కన్నారావు, ఇవి రమణ, గొంతిన నాగరాజు, గొంతిన జగదీష్, అభిరామ్, దానియేలు, వాసుదేవరావు, రమణ, కొండబాబు, సీతారాం, బాలు, లోకేష్ రెడ్డి, ఓ అప్పలరాజు, కడితిరాజు, సీరపు రెడ్డి, నానాజీ,ఇ.సత్యనారాయణ, భాస్కర్ రావు, బండి శ్రీను, ఆర్పీలు, వివిధ అనుబంధ సంస్థల మహిళలు, వైఎస్ఆర్సిపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఏసీబీ వలలో గ్రామ పంచాయతీ కార్యదర్శి

రూ.7 వేలు లంచం తీసుకుంటూ పట్టుకున్న అధికారులు

విశాలాంధ్ర బ్యూరో - అనకాపల్లి : లంచం తీసుకుంటూ ఏసీబీ అధికారులకు పంచాయతీ కార్యదర్శి పట్టుబడిన ఘటన అనకాపల్లి జిల్లా గొలగం పంచాయతీలో చోటుచేసుకుంది. ఏసీబీ డీఎస్పీ రమ్య తెలిపిన వివరాలు ప్రకారం.. అనకాపల్లి జిల్లా, గొలగం పంచాయతీకు చెందిన తోట బాజ్జీ వృత్తిపరంగా కాంక్రీట్ స్లాబ్ డెక్కింగ్ కూలిగా పనిచేస్తూ ఉంటాడు. బాజ్జీ తండ్రి ఈశ్వరరావు చనిపోయిన తర్వాత అతని పేరుపై వున్న ఆస్తిని తన పేరుకి మార్చేందుకు కావలసిని డాక్యుమెంట్లు సిద్ధం చేసుకుని గొలగం గ్రామ పంచాయతీ కార్యదర్శి కొసిరెడ్డి కనకబాబును బాజ్జీ ఆశ్రయించాడు. వీటికి సంబంధించిన పనులకు నిమిత్తం రూ.10 వేలు డిమాండ్ చేశాడు. రూ.7 వేలకు బేరం కుదుర్చుకొని మంగళవారం ఏసీబీ అధికారులకు బాధితుడు ఫిర్యాదు చేశాడు. ఏసీబీ డీఎస్పీ రమ్య వేసిన పథకం ప్రకారం అధికారులు మాటు వేశారు. ముందుగా రూపొందించిన పథకం ప్రకారం బాజ్జీ రూ.7 వేల నగదును కొసిరెడ్డి కనకబాబుకు అందజేశాడు.ఊహించని రీతిలో దాడి చేసిన ఏసీబీ అధికారులు కనకబాబును రెడ్ హ్యాండెడ్గా పట్టుకున్నారు. ఈ సందర్భంగా ఏసీబీ డీఎస్పీ రమ్య మాట్లాడుతూ, ప్రజల పనులను అధికారులు డబ్బులు లేకుండా నిస్వార్థంగా చేపట్టాలని, ఈ విధంగా స్వార్థ బుద్ధితో లంచం తీసుకుంటే శిక్షకు గురవుతారని హెచ్చరించారు. రాష్ట్రంలో అవినీతి నిరోధక శాఖ కార్యాలయాలు అన్ని జిల్లాల్లో ఉన్నాయని ఎవరైనా ప్రభుత్వ ఉద్యోగి లంచం అడిగితే ముందుగా తమను ఆశ్రయించాలని ఆమె కోరారు. కనకబాబుపై కేసు నమోదు చేసి రిమాండ్ కు పంపుతున్నట్లు తెలిపారు.

జిల్లాలో నేషనల్ డిఫెన్స్ కాలేజ్ బృందం పర్యటన

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : క్షేత్ర పర్యటనలో భాగంగా 16 మందితో కూడిన జాతీయ భద్రతా కళాశాల, ఢిల్లీ (నేషనల్ డిఫెన్స్ కాలేజీ) బృందం విశాఖలో పర్యటిస్తోంది. మూడు రోజుల పాటు జిల్లాలో వివిధ అభివృద్ధి , సంక్షేమ కార్యక్రమాల అమలును ఈ బృందం పర్యవేక్షణ చేయనున్నది. ఎయిర్ వైస్ మార్షల్ మనీష్ కుమార్ గుప్త నేతృత్వంలోని ఈ బృందం మంగళవారం జిల్లా కలెక్టర్ డా ఏ.మల్లిఖార్జునను కలెక్టరేట్లో ఛాంబర్లో కలిశారు. జిల్లాలో పర్యటన చేస్తున్న బృంద సభ్యులకు కలెక్టర్ అభినందనలు తెలిపారు.ఈ సందర్భంగా జిల్లాలో చేపడుతున్న వివిధ అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమ వివరాలను కలెక్టర్ డా ఏ మల్లిఖార్జున బృంద సభ్యులకు తెలిపారు. వైద్యం, విద్య, వ్యవసాయం, యువతకు వృత్తి నైపుణ్యత, ప్రజా సంక్షేమం కోసం ప్రభుత్వం తీసుకున్న చర్యలను వారికి వివరించారు. ఈ బృందంలో ఆర్మీ, నేవీ, ఎయిర్ ఫోర్స్ కు చెందిన అధికారులు, వివిధ దేశాలకు చెందిన సైనిక అధికారులు ఉన్నారు. ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను వీరు అధ్యయనం చేయనున్నారు.ఈ కార్యక్రమంలో జాయింట్ కలెక్టర్ కె.మయూర్ అశోక్, అధికారులు పాల్గొన్నారు.

ప్రతి ఒక్కరూ పర్యావరణ పరిరక్షణకు కృషి చెయ్యాలి

విశాలాంధ్ర - మల్కాపురం : మొక్కలను నాటడం ద్వారా, ప్లాస్టిక్ వాడకాన్ని తగ్గించడం ద్వారా ప్రతి ఒక్కరు పర్యావరణ పరిరక్షణకు కృషి చేయాలని జాతీయ సేవా పథకం జిల్లా ప్రోగ్రాం అధికారి ఇ.పీ.ఎస్. భాగ్యలక్ష్మి అన్నారు. స్థానిక సెయింట్ ఆన్స్ కళాశాలలో జరిగిన పర్యావరణ సదస్సులో ఆమె ముఖ్య వక్తగా మాట్లాడుతూ-మొక్కలను విరివిగా పెంచాలని, వాటి వల్ల ఆక్సిజన్ లభించడమే కాక కాలుష్యం తగ్గుతుందని అన్నారు. పచ్చదనానికి, పరిశుభ్రతకు, ఆహ్లాదకర వాతావరణానికి, టూరిజం అభివృద్ధి చెందడానికి, మానవాళి శ్రేయస్సుకు, ఆహార లబ్ధికి మొక్కల పెంపకం ఎంతో అవసరమని అన్నారు. అనంతరం పర్యావరణ పరిరక్షణపై అధ్యాపకురాలు శ్రీమతి సలోమి ప్రసంగించారు. సదస్సులో భాగంగా విద్యార్థినులంతా మొక్కలను నాటారు .ప్లాస్టిక్ మంచినీటి సీసాలకు బదులుగా స్టీలు సీసాలను వాడడానికి సిద్ధపడి, వాటిని ప్రదర్శించారు. పర్యావరణ పరిరక్షణకు విశేష కృషి చేస్తున్న అధ్యాపకురాలు శ్రీమతి సలోమి ని ఈ సందర్భంగా అంతా అభినందించారు.

ఏయూను సందర్శించిన జపాన్ బృందం

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆంధ్ర విశ్వవిద్యాలయాన్ని జపాన్ కి చెందిన ప్రతినిధుల బృందం మంగళవారం ఉదయం సందర్శించారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డితో భేటీ అయ్యారు. ఈ సందర్భంగా పర్యావరణ సంబంధ అంశాలపై పనిచేయడానికి ఆసక్తి వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఏయూ వీసీ ఆచార్య ప్రసాద రెడ్డి మాట్లాడుతూ ఏయూలో ప్రత్యేకంగా జపాన్ కార్నర్ ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. తమ విద్యార్థులకు జపాన్ భాష, సంస్కృతులను బోధించే సిబ్బందిని అందించాలని సూచించారు. జపాన్ పరిశ్రమలు, విశ్వవిద్యాలయాలతో కలసి పనిచేయడానికి తాము సిద్ధంగా ఉ న్నామన్నారు. ఏయూలో ఏర్పాటు చేసిన స్టార్టప్, ఇక్యుబేషన్ సెంటర్ ఆ హబ్ సదర్శించాలని జపాన్ ప్రతి నిధులు బృందాన్ని ఆహ్వానించారు. కార్యక్రమంలో రిజిస్ట్రార్ ఆచార్య ఎం. జేమ్స్ స్టీఫెన్, రాంకీ జపాన్ సిఈఓ సయూరి మట్సునో, విశాఖ రాంకీ సిటీ ఎం.డి డాక్టర్ లాల్ కృష్ణ తదితరులు పాల్గొన్నారు. అనంతరం జపాన్ ప్రతినిధుల బృందం ఏయూలోని జపాన్ ఇన్ఫర్మేషన్, స్టడీ సెంటర్ ను సందర్శించారు.

సేవాభావంతోనే నర్సింగ్ వృత్తిలో రాణింపు

జిమ్సర్ ప్రో విసి డాక్టర్ గీతాంజలి

విశాలాంధ్ర - మధురవాడ : సహనం, సేవాభావంతో నర్సింగ్ వృత్తిని చేపట్టాలని అప్పడే వృత్తిలో రాణించి ఉన్నత శిఖరాలకు చేరు కోగలరని గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి (జిమ్సర్) ప్రోవైస్ ఛాన్సలర్ డాక్టర్ బి.గీతాంజలి పేర్కొన్నారు. గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ నర్సింగ్లో వివిధ రాష్ట్రాలు నుంచి వచ్చి బి.ఎస్సీ.నర్సింగ్ కోర్సులో ప్రవేశం పొందిన విద్యార్థులకు మంగళవారం తేది: 06-02-2024 న నిర్వహించిన నర్సింగ్ వృత్తి ప్రతిజ్ఞ కార్యక్రమానికి ఆమె ముఖ్య అతిథిగా హాజరయ్యారు. నర్సింగ్ విద్యలో ఉన్నత ప్రమాణాలను నెలకొల్పడం గీతం లక్ష్యం అని ఆయన తెలిపారు. వైద్య ఆరోగ్య రంగం విస్తరిస్తున్న కొద్ది నర్సింగ్ వృత్తికి డిమాండ్ పెరుగుతోందని, ప్రపంచ వ్యాప్తంగా అవకాశాలు లబిస్తున్నాయని అన్నారు.అబివృద్ధి చెందిన దేశాలలో నర్సింగ్ వృత్తికి అధిక ప్రాధాన్యత ఉందన్నారు.గీతం ఇనిస్టిట్యూట్ ఆఫ్ మెడికల్ సైన్సెస్ అండ్ రీసెర్చి డీన్ డాక్టర్ ఎస్.పి.రావు మాట్లాడుతూ రోగుల పట్ల సహనం ప్రేమతో వ్యవహరించేవారు నర్సింగ్ వృత్తిలో విజయం సాధిస్తారని తెలిపారు. రోగికి స్వస్తత చేకూరడంలో నర్సింగ్ సేవలూ ముఖ్యమైనవి అన్నారు. ప్రభుత్వ నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎమ్.సత్యవతి మాట్లాడుతూ వృత్తి విలువలను కాపాడాలని పిలుపునిచ్చారు. గీతం నర్సింగ్ ప్రిన్సిపాల్ డాక్టర్ బి.వెంకటేషన్ మాడ్లాడుతూ ఆంధ్ర, కేరళ, తమిళనాడు, ఒడిస్సా, మణిపూర్, పశ్చిమ బెంగాల్ రాష్ట్రాల నుంచే కాక నేపాల్ వంటి దేశాలనుంచి వచ్చిన విద్యార్థినిలు తమ వద్ద నర్సింగ్ విద్యను అభ్యసిస్తున్నారని వెల్లడించారు. కార్యక్రమంలో భాగంగా నర్సింగ్ విద్యార్థినీ, విద్యార్థులు వృత్తిని అంకిత భావంతో చేపడతామని కొవ్వొత్తులతో ప్రతిజ్ఞ చేశారు.

IN THE HONOURABLE COURT OF THE SPECIAL MAGISTRATE-VII AT VISAKHAPATNAM
CC 1477/2022

Between:
M/S. Shriram Transport Finance Company Ltd., Visakhapatnam rep. By its GPA Holder M Srinivas Rao
... Complainant

And :
Chilla Krishna
...Accused

To
Accused:
Chilla Krishna, S/o. Appa Rao Chilla, D/No. 31-14-247, Near Gandhi Bomma, Allipuram Main Road, Allipuram, Visakhapatnam- 530004.

PROCLAMATION REQUIRING THE APPEARANCE OF ACCUSED

Whereas, the above named complainant has filed the bove matter against you for the offence punishable der Section 138 of N.I Act. You have efused the summons which is sent through court in the above matter and thereby Honour able Court has issued NBW Warrant against you on Dt. 04-05-2023 and you have been continuously absent and there was no representation on your behalf. This proclamation is made as directed vide order dated: 27-11-2023 by Honourable Court. Therefore, you are hereby required to appear before the Honourable Court on 04-03-2024 at 10:30 a.m., failing which you will be treated as an Absconder and the matter will be proceeded further in your absence.

(BY ORDER OF THE COURT)
SRI. Y VIJAYA SARADHI, ADVOCATE, KRM Colony, Maddilapalem, Visakhapatnam.

కార్మికులలో భయాందోళనలు కలిగిస్తున్న యాజమాన్య చర్యలను తక్షణం ఆపాలి

విశాలాంధ్ర - కూర్మన్నపాలెం : స్టీల్ యాజమాన్యం సృష్టిస్తున్న కార్మికులలో భయాందోళనలను తక్షణం ఆపాలి అని స్టీల్ సిఐటియు అధ్యక్షులు వైటి దాస్ యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ సిఐటియు మరియు మిత్రపక్షాల ఆధ్వర్యంలో ప్లాంట్ లోని ఈడీ (వర్క్స్) కార్యాలయం వద్ద ధర్నా నిర్వహించారు. ధర్నా అనంతరం సిజియం (వర్క్స్) సోప్తి గారికి వినతి పత్రం అందజేశారు. ఈ ధర్నా నుద్దేశించి వైటి దాస్ మాట్లాడుతూ స్టీల్ యాజమాన్యం రోజుకొక సర్క్యులర్ ద్వారా కార్మికులలో భయాందోళన సృష్టిస్తూ స్టీల్ ఉత్పత్తికి అంతరాయం కలిగించే విధంగా చర్యలు చేపడుతోందని ఆయన తీవ్రంగా విమర్శించారు. కార్మిక సమస్యలను పక్కదోవ పట్టించే విధంగా నేడు బయోమెట్రిక్ విధానంతో కార్మికులను గందరగోళంలోకి నెడుతోందని దీనిని తక్షణం విరమించుకుని కార్మిక సమస్యలపై చిత్తశుద్ధితో చర్యలు చేపట్టాలని ఆయన డిమాండ్ చేశారు.స్టీల్ సిఐటియు వర్కింగ్ ప్రెసిడెంట్ పి శ్రీనివాసరాజు, అదనపు ప్రధాన కార్యదర్శి బి అప్పారావు, మిత్రపక్షాల నాయకులు డివి రమణ రెడ్డి, సిహెచ్ సన్యాసిరావు, క్రర ప్రకాష్ మాట్లాడుతూ ప్లాంట్ లో స్టీల్ కార్మికులకు మౌలిక సదుపాయాలు కల్పించకుండా యాజమాన్యం ఏకపక్ష నిర్ణ యాలను వారి తీవ్రంగా విమ ర్శించారు. స్టీల్ యాజమాన్యం కార్మికులను గందర గోలానికి గురి చేస్తుంటే గుర్తింపు యూనియన్ వాటికి ఆద్యం పోస్తున్నట్టుగా ప్రకటనలు చేయడం తీవ్ర అభ్యంతరాన్ని కలిగిస్తోందని వారు అన్నారు. గుర్తింపు యూనియన్ స్పష్టమైన వైఖరితో యాజమాన్యంపై పోరాటానికి పిలుపునిస్తే వారి వెనుక పోరాటానికి సిద్ధంగా ఉన్నామని వారు స్పష్టం చేశారు. యాజ మాన్యం ఇదే వైఖరిని కొనసాగిస్తే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని వారు హెచ్చరించారు. దీనిపై స్పందించి సోప్తి మాట్లాడుతూ ఈ విషయాన్ని ఉన్నత యాజమాన్యం దృష్టికి తీసుకు వెళ్తానని ఆయన హామీ ఇచ్చారు. ఈ ధర్నాలో స్టీల్ సిఐటియు ప్రతినిధులు కృష్ణమూర్తి, మహేష్, శ్రీనివాస్, బాలశౌరి, మొహిద్దిన్, పూర్ణచంద్రరావు తదితరులతో పాటు వివిధ విభాగాల అధ్యక్ష కార్యదర్శులు మరియు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

ఎంపీడీఓను కలిసిన గేదెల

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : ఎంపీడీఓ గా నూతనంగా భాద్యతలు స్వీకరించిన వెంకటా చర్యను మంగళవారం విశాఖ డెయిరీ డైరెక్టర్ గేదెల సత్యన్నారాయణ ఆధ్వర్యంలో మండల పరిషత్ కార్యాలయంలో మర్యాద పూర్వకంగా కలిశారు. అనంతరం ఎంపిడిఓ ను సాలువా తో ఘనంగా సత్కరించి శుభాకాంక్షలు తెలిపారు. ఎంపీడీవోను కలిసిన వారిలో రాష్ట్ర కిసాన్ సెల్ ప్రధాన కార్యదర్శి కొల్లిమల్ల అచ్చిం నాయుడు, ఎంపీటీసీ అర్జున అప్పారావు, మాజీ పిఎసిఎస్ అధ్యక్షులు గుమ్మడి రాజు నాయుడు, మండల ఏఓ తదితరులు పాల్గొన్నారు.

శాంతి భద్రతలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తప్పవు

ఐటిడిఏ పీఓ అభిషేక్

విశాలాంధ్ర - పెదబయలు : శాంతి భద్రతలను అతిక్రమిస్తే చట్టపరమైన చర్యలు తీసుకుంటామని ఐటిడిఏ పిఓ వి. అభిషేక్ హెచ్చరించారు. మంగళవారం పెదబయలు మండలం ఎర్రబయలు గ్రామాన్ని సందర్శించారు. ఎర్రబయలు, వనుగుపల్లి, గొందిపల్లి గ్రామస్తుల మధ్య జరిగిన సంఘటనపై విచారణ చేపట్టారు. భూ వివాదాలు ఉంటే అధికారుల దృష్టికి తీసుకుని వచ్చి పరిష్కరించుకోవాలని సూచి ంచారు. ఇళ్ల మీద పడి ధ్వంసం చేస్తే నష్ట పరిహారం ఎవరు ఇస్తారని ప్రశ్నించారు . ఇటువంటి సంఘటనల జరిగితే 144 సెక్షన్ అమలు చేస్తామన్నారు. చిన్న సమస్యను ఎందుకు పరిష్కరించలేక పోయారని గ్రామ పెద్దలను ప్రశ్నించారు. మీలో మీరు కొట్టుకుంటే వ్యవస్థ ఎందుకని మండ పడ్డారు జల్లి కాంతమ్మ, జల్లి నీలమ్మ, క్రమ్మ, లక్ష్మి, చిన్నమ్మల మధ్య జరిగిన వివాదంపై హైకోర్టు తీర్పుపై ఆరా తీసారు. భూ వివాదంపై సబ్ కలెక్టర్ ఇచ్చిన ఆదేశాలు అమలులో ఉన్నాయి. ఇంకా సమస్య ఉంటే స్పందనకు వచ్చి ఫిర్యాదు చేయాలని ఇళ్లమీద పడి ధ్వంసం చేయడం నేరమని అన్నారు. 1970 లో జరిగిన సర్వే ప్రకారం భూమి వనుగురాయి సర్వే నెం.30 లో ఉందన్నారు. చట్టాన్ని సక్రమంగా అమలు చేసి న్యాయం చేస్తామన్నారు. చట్టాన్ని చేతుల్లోకి తీసుకుని దాడులకు పాల్పడితే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు ఈ కార్యక్రమంలో పాడేరు ఎఎస్పి.కె.ధీరజ్. పెదబయలు రెవెన్యూ అధికారులు పోలీస్ శాఖ వారు మండల స్థాయి అధికారులు తదితరులు పాల్గొన్నారు.

బజాజ్ ఫిన్‌సర్వ్ లార్జ్, మిడ్ క్యాప్ ఫండ్ ఆవిష్కరణ

విశాలాంధ్ర/విశాఖపట్నం : బజాజ్ ఫిన్‌సర్వ్ అసెట్ మేనేజ్‌మెంట్, కొత్త ఈక్విటీ ఫండ్ 'బజాజ్ ఫిన్సర్వ్ లార్జ్ అండ్ మిడ్ క్యాప్ ఫండ్'ను ప్రారంభించినట్లు ప్రకటించింది. ఇది 'మోట్ ఇన్వెస్టింగ్' ద్వారా పెట్టుబడిదారుల సంపదను పెంచడానికి వ్యూహాత్మకంగా రూపొందింది. ఫండ్ అనేది ఓపెన్-ఎండ్ ఈక్విటీ స్కీమ్, ఇది లార్జ్-క్యాప్, మిడ్-క్యాప్ స్టాక్‌లలో పెట్టుబడిని లక్ష్యంగా చేసుకుంటుంది. దీర్ఘకాలిక స్థిరత్వం, లాభదాయకతను నిర్ధారించడానికి ఎకనామిక్ మోట్స్ భావనను నొక్కి చెబుతుంది. బజాజ్ ఫిన్‌సర్వ్ లార్జ్, మిడ్ క్యాప్ ఫండ్ అసెట్ అలోకేషన్ స్ట్రాటజీలను రూపొందించడానికి 'ఎకనామిక్ మోట్' అనే విలక్షణమైన వ్యూహాన్ని ఉపయోగిస్తుంది. పెట్టుబడి పరంగా, ఎకనామిక్ మోట్ రక్షిత అవరోధంగా పనిచేస్తుంది. అభివృద్ధి చెందుతున్న వ్యాపారంలో సంభావ్య సవాళ్ల నుండి కంపెనీ లాభాలను కాపాడుతుంది. ఈ వ్యూహం వేగవంతమైన వృద్ధి, లాభదాయకత, స్థిరమైన పోటీ ప్రయోజనానికి సంభావ్యత కలిగిన సంస్థలను గుర్తించడంపై దృష్టి పెడుతుంది.

రెండవ విడత జగనన్న ఆరోగ్య సురక్ష

విశాలాంధ్ర - బుచ్చయ్యపేట : మండలంలో స్థానిక శాసన సభ్యులు కరణం ధర్మ శ్రీ ఆదేశాలు తో మంగళవారం కందిపూడి గ్రామంలో జగనన్న రెండవ విడత ఆరోగ్య సురక్ష కార్యక్రమాన్ని ఉమ్మడి విశాఖ జిల్లా పోరం అధ్యక్షులు దొండ రాంబాబు పాల్గొని ప్రారంభించారు గ్రామం లో ప్రతి ఒక్కరికి బిపి షుగర్ వంటి పరీక్షలు ఉచితంగా చేసి వాటికి సంబంధించిన మందులను అందజేశారు అంతేకాక అర్థో పెడిక్ మరియు చిన్న పిల్లల వైద్య నిపుణుల సమక్షంలో ఆరోగ్య పరీక్షలు నిర్వహించి అవసరమైన వారికి మందులను ఉచితంగా అందజేశారు అనంతరం జడ్పిటిసి దొండ రాంబాబు మాట్లాడుతూ ప్రజా సంక్షేమ కోసం నిరంతరం కృషి చేస్తున్న గౌరవ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డిని మరొకసారి ఆశీర్వదించాలని కోరారు కార్యక్రమనికి రెవెన్యూ సిబ్బంది మరియు వైద్య సిబ్బంది సచివాలయ సిబ్బంది గ్రామ వాలంటీర్లు గ్రామ సర్పంచ్ గణేష్,ఎంపిటిసి సీత సన్యాసి నాయుడు పెద్దాడ నాయుడు సచివాలయం కన్వీనర్ సర్పంచులు,గ్రామ ప్రజలు,నాయుకులు పాల్గొన్నారు.

తహాశీల్దార్ పోలింగ్ బూత్‌ల పరిశీలన

విశాలాంధ్ర - రంపచోడవరం : మండల పరిధిలో ఉన్న పోలింగ్ బూతులలో మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసే విధంగాచర్యలు తీసుకోవడం జరుగుతుందని రంపచోడవరం మండల తాసిల్దార్ ఎ.కృష్ణ జ్యోతి పేర్కొన్నారు, మంగళవారం రంప చోడవరం మండలంలోని 13 పోలింగ్ బూతులను పరిశీలించడం జరిగిందని అదేవిధంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే, రంపచోడవరం సబ్ కలెక్టర్ యస్. ప్రశాంత్ కుమార్ వారి ఆధ్వర్యంలో ఎప్పటికప్పుడు పోలిక బూతులను పరిశీ లిస్తామని ఆమె తెలిపారు, రంపచోడవరం మండలంలోని అన్ని పోలింగ్ బూతులలో మౌలిక సదుపాయాలు ఈ విధంగా ఉన్నవి పరిశీలించి ఎప్పటికప్పుడుపై అధికారులకు నివేదికల సమర్పించడం జరుగుతుందని ఆమె తెలిపారు, ప్రతి పోలింగ్ బూతులో కరెంటు, మరుగు దొడ్లు, పోలింగ్ చేసింది సంబంధించిన భవనాలు ఏ విధంగా ఉన్నవి పరిశీ లించామని తెలిపారు, తాసిల్దార్ వెంట సీనియర్ అసిస్టెంట్లు ఇందిరా బాయ్, చెల్లాయమ్మ, టి.లక్ష్మణ్ రెవిన్యూ ఇన్స్పెక్టర్ యన్.విగ్నేష్ వీఆర్వోలు పాల్గొన్నారు,

ప్రేరణ పై మహిళల్లో అవగాహన

విశాలాంధ్ర - దేవీపట్నం : దేవీపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో ఇందుకూరు గ్రామంలోని రామాలయం వద్ద రంపచోడవరం సిఐ వాసా వెంకటేశ్వర రావు ఆధ్వర్యంలో అవగాహనా కార్యక్రమం మంగళవారం నిర్వహించారు.మహిళలకు 18 -30 వయస్సు గల మహిళలకు పోలీస్ఇం శాఖ ద్వారా ఏర్పాటు చేసే ఉద్యోగ అవకాశాలు కొరకు దరఖాస్తు చేసుకోవాలన్నారు.ఇంకా ఇందులో రోడ్డు ప్రమాదాలు, లోన్ యాప్స్ పై అప్రమత్తం గా ఉండాలని సూచించారు. అసాంఘిక కార్యకలాపాలకు, చెడు వ్యసనాలకు బానిస కాకుండా ఉండాలని జాగ్రత్తలు చెప్పారు.

సికిల్ సెల్ పట్ల అప్రమత్తంగా ఉండండి...

ఐటిడిఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గనోరే

విశాలాంధ్ర - రంపచోడవరం : ఏజన్సీలోని అన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాల పరిధిలో గల గ్రామాలలో సికిల్ సెల్ వ్యాధి ఉన్న వారిని గుర్తెనిచ్చేందుకు రక్త నమూనాలు ఏఎన్ఎమ్‌ల ద్వారా స్వీకరించటం జరుగుతుందని రంపచోడవరం ఐటిడిఏ పిఓ సూరజ్ గనోరే పేర్కొన్నారు. మంగళ వారం స్థానిక ఐటిడిఏ సమావేశపు హాల్లో అదనపు జిల్లా వైద్య ఆరోగ్య శాఖధికారి జి ప్రకాశంతో కలసి అన్ని పిహెచ్ సిల వైద్యాధికారులతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఏజన్సీ ఏడు మండ లాల్లో 2,18,385 మంది జనాభా ఉన్నారని 18 పి హెచ్ సి ల పరిధిలో ప్రతి ఇంటికి అన్ని పాఠశాలలకు వెళ్లి సికిల్ సెల్ రక్త నమూనాలు స్వీకరించాలన్నారు.1 19425 కిట్లు రావటం జరిగిందని ప్రతి పి హెచ్ సి కి కిట్లు సరఫరా చేయటం జరుగుతుందన్నారు. ఇంతవరకు ఎంతమంది వ్యాధిగ్రస్తులను గుర్తించింది ఆరా తీశారు. 40 సంవత్సరాలు లోపు వ్యక్తుల రక్త నమూనాలు స్వీకరించాలన్నారు. సికిల్ సెల్ వ్యాధి గస్తులను గుర్తించి పింఛన్లు ప్రతి నెలా అందించటం జరుగుతుందన్నారు.ఈ సమావేశంలో వైద్యాధికారులు రాధిక కెల్విన్ సాహిని ఎంపీహెచ్ఈ ఓ పీటర్ వెలుగు ఏపిడి ఏ శ్రీనివాస్ వివిధ పి హెచ్ సి ల వైద్యాధికారులు పాల్గొన్నారు.

ఎంపీడీవోగా చంద్రరావు

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : స్థానిక మండల నూతన ఎంపీడీవోగా జి.చంద్రరావు బాధ్యతలు చేపట్టారు. ఈయన మన్యం జిల్లా మామిడి మండలంలో ఎంపీడీవోగా విధులు నిర్వహిస్తూ సాధారణ బదిలీల్లో భాగంగా మండలంలో బదిలీపై వచ్చారు. ఈ సందర్భంగా సోమవారం ఆయన స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ఎంపీడీవోగా తన విధి నిర్వహణను సమర్థవంతంగా నిర్వర్తించి, అధికారులను, సిబ్బందిని సమన్వయం చేసుకుంటూ మండల అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. తన పరిధిలో పరిష్కారమయ్యే ఎటువంటి సమస్యలు తీసుకొచ్చిన పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకుంటానని ఆయన చెప్పారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో సిబ్బంది పాల్గొన్నారు.

దారాలమ్మ దేవాలయం నిర్మాణానికి సన్నాహాలు

విశాలాంధ్ర - సీలేరు : అంతరాష్ట్ర భక్తుల ఆరాధ్య దైవం ధారకొండ శ్రీదారాలమ్మ తల్లి దేవాలయం 50 లక్షలతో నిర్మాణానికి ఎండోమెంట్ అధికారులు సన్నాహాలు చేస్తున్నారు. ఐదు దశాబ్దాల క్రితం భక్తులు అమ్మవారి దేవాలయం నిర్మాణం చేపట్టారు. ప్రస్తుతం దేవాలయం శిథిలావస్థకు చేరడంతో సిజీఎఫ్ నిధులు 50 లక్షలను ఎండోమెంట్ అధికారులు మంజూరు చేశారు. దీంతో దేవాలయం నిర్మాణానికి మంగళవారం కొలతలు తీసుకున్నారు. మాఘ మాసంలో అమ్మవారి దేవాలయం నిర్మాణం ప్రారంభిస్తామని ఎండోమెంట్ డిఈఈ కింతాడ కృష్ణ తెలిపారు. ఈ కార్యక్రమంలో ఏఈ అన్నెం వీవీ శివప్రసాద్, ఈవో సాంబశివరావు, కాంట్రాక్టర్ నాయుడు, సమరసత సేవ ఫౌండేషన్ జిల్లా సంయోజక్ గొర్లె గణేశ్వరరాజు, గ్రామస్తులు సుంకరి విష్ణుమూర్తి, రెడ్డి రామారావు, రామ్మూర్తి భక్తులు పాల్గొన్నారు.

ఘనంగా ఆంజనేయ స్వామి వార్షికోత్సవం

విశాలాంధ్ర - యస్. రాయవరం : మండలంలో గోకుల పాడు గ్రామాల ఆంజనేయ స్వామి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు. వార్షికోత్సవం సందర్భంగా స్వామివారి ఆలయముకు భక్తులు ఉదయం నుండి వచ్చి దర్శించుకుని పూజలు చేశారు. ప్రత్యేక హోమం కార్యక్రమం ఏర్పాటు చేయడంతో భక్తులు తిలకించారు. వచ్చిన భక్తులకు ఉత్సవ కమిటీ ప్రసాదాలను అందజేశారు. వార్షికోత్సవం సందర్భంగా భారీ తీర్థం తో పాటు బాణాసంచా ఏర్పాటు చేశారు. స్వామివారిని వివిధ రాజకీయ పార్టీ నాయకులు వచ్చి దర్శించుకున్నారు.

పబ్లిక్ లైబ్రరీలో నేడు 'మూడుదారులు'పుస్తక పరిచయం

విశాలాంధ్ర - విశాఖ కలెక్టరేట్ : సీనియర్ పాత్రికేయులు దేవులపల్లి అమర్ రచించిన.. మూడు దారులు.. పుస్తక పరిచయ సభ పబ్లిక్ లైబ్రరీ, ద్వారకానగర్, విశాఖ లో ఫిబ్రవరి 7వ తేదీ బుధవారం ఉదయం నిర్వహిస్తున్నారు. (ఈ పుస్తకం ఆవిష్కరణ సభ విజయవాడలో జనవరి 27వ తేదీన నిర్వహించారు). న్యూఢిల్లీ లోని ప్రతిష్టాత్మక రూపా పబ్లికేషన్స్ ప్రైవేటు లిమిటెడ్ ఈ పుస్తకాన్ని ప్రచురించింది.ఈ పుస్తకం ఇంగ్లీష్ ప్రతి న్యూఢిల్లీ లో జనవరి 16న ఆవిష్కరించారు. విశాఖలో పుస్తక పరిచయ సభకు ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం పూర్వ వైస్ ఛాన్సలర్ ప్రొఫెసర్ వి.బాలమోహన్ దాస్ ముఖ్య అతిథి. 'లీడర్' పత్రిక సంపాదకులు వి.వి.రమణమూర్తి మూడు దారులు పుస్తకాన్ని సమీక్షిస్తారు. ఆంధ్ర విశ్వవిద్యాలయం జర్నలిజం విభాగం విశ్రాంత ప్రధాన ఆచార్యులు ప్రొఫెసర్ పి. బాబీ వర్ధన్ సభకు అధ్యక్షత వహిస్తారు. పాత్రికేయ ప్రముఖులు మంగు రాజగోపాల్ ఆత్మీయ ప్రసంగం చేస్తారు. రచయిత దేవులపల్లి అమర్ స్పందనతో సభా కార్యక్రమం ముగుస్తుంది.

వై.రామవరం ఎంపిడిఓగా రవికిశోర్

విశాలాంధ్ర - వై.రామవరం : వై.రామవరం ఎంపిడిఓగా రవికిశోర్ నియమితులయ్యారు. ఎన్నికల బదిలీల్లో బాగంగా అన్నమయ్య జిల్లా రాజం పేట నుండి ఆయన ఇక్కడకు వచ్చారు.మంగళవారం తన కార్యాలయంలో బాధ్యతలు స్వీకరించారు. మండలంలో పారదర్శకమైన సేవలు అందిస్తానని అన్నారు.

ఆడుదాం - ఆంధ్రకు విస్తృత ప్రచారం కల్పించాలి

బ్రాండింగ్ కమిటీ సమావేశంలో ఏడీసీ కె.ఎస్.విశ్వనాథన్

విశాలాంధ్ర -విశాఖ కలెక్టరేట్ : గ్రామీణ, పట్టణ ప్రాంతాల్లో క్రీడాకారుల ప్రతిభను వెలికి తీసేందుకు మరింత అత్యున్నతంగా తీర్చిదిద్దేందుకు ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం నిర్వహిస్తున్న ఆడుదాం - ఆంధ్ర రాష్ట్ర స్థాయి క్రీడాపోటీలకు ప్రజల్లో విస్తృత ప్రచారం కల్పించాలని, ఆ దిశగా చర్యలు తీసుకోవాలని జీవీఎంసీ అదనపు కమిషనర్ కె. ఎస్. విశ్వనాథన్ అధికారులను ఆదేశించారు. ఈ నెల 9 నుంచి 13వ తేదీ వరకు విశాఖపట్టణం వేదికగా జరిగే ఆడుదాం - ఆంధ్ర పోటీలకు సంబంధించిన ప్రచార ఏర్పాట్లపై మంగళవారం ఉదయం ఏడీసీ తన ఛాంబర్లో వివిధ విభాగాల అధికారులతో సమీక్షా సమావేశం నిర్వహించారు. శాప్, క్రీడాప్రాధికార సంస్థ, సమాచార పౌర సంబంధాల శాఖ, జీవీఎంసీ జోనల్ కమిషనర్లు, ప్లానింగ్ సెక్రటరీలు తదితరులు పాల్గొని వివిధ అంశాలపై చర్చించారు. ఈ సందర్భంగా ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ మాట్లాడుతూ నగరంలోని ప్రధాన కూడళ్లలో, ప్రజలు ఎక్కువగా సంచరించే ప్రాంతాల్లో హోర్డింగులు, జెండాలు, బిల్ బోర్డులు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించారు. క్రీడాకారులు బస చేసే చోట నుంచి క్రీడా మైదానాలకు వచ్చే దారుల్లో ప్రధానంగా ఫ్లెక్సీలు, హోర్డింగులు ఉండేలా చూసుకోవాలని చెప్పారు. ఎయిర్ పోర్టు నుంచి పీఎం పాలెంలోని ఏసీఏ క్రికెట్ స్టేడియం వరకు రోడ్లకు ఇరువైపులా, మధ్యలో ఆడుదాం - ఆంధ్ర విశిష్టతలను తెలుపుతూ హోర్డింగులు, బిల్ బోర్డులు, ఫ్లెక్సీలు, జెండాలు ఏర్పాటు చేయాలని సూచించారు. బ్రాండింగ్ కమిటీలోని సభ్యులు, ఆయా జోన్ల కమిషనర్లు, శాప్, క్రీడాప్రాధికార సంస్థ అధికారులు సంయుక్త పర్యటన చేసి తనకు నివేదించాలని ఏడీసీ కె.ఎస్. విశ్వనాథన్ సమీక్షలో భాగంగా అధికారులను ఆదేశించారు. సమావేశంలో శాప్ డీడీ రమణ, డీఎస్డీవో జూన్ గ్యాలియెట్, సమాచార పౌర సంబంధాల శాఖ సంయుక్త సంచాలకులు వి. మణిరామ్, వివిధ జోన్ల కమిషనర్లు, అసిస్టెంట్ సిటీ ప్లానర్స్, ఇతర అధికారులు పాల్గొన్నారు.

అలంకారంగా మిగిలిపోయిన మాడుగుల ఆశావహులు

సభలో మాట్లాడే అవకాశం ఇవ్వని చంద్రబాబు.. ఆశావహుల్లో నిరాశ

విశాలాంధ్ర - కే కోటపాడు : ఈ మండలం గొండు పాలెంలో జరిగిన రా కదిలిరా సభ మాడుగుల టికెట్ ఆశిస్తున్న ముగ్గురు ఆశావహులకు తీరని వ్యథ మిగిల్చింది . ఈ సభలో మాడుగుల అభ్యర్థిని ప్రకటించి పరిచయం చేస్తారని ఎంతో ఆశగా ఎదురు చూస్తున్న పార్టీ ఇన్చార్జి పివిజి కుమార్, మాజీ ఎమ్మెల్యే గవిరెడ్డి రామానాయుడు, సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావులు అంచనాలను తలకిందులు చేసి చంద్రబాబు వీరి ముగ్గిరిని మరింత గందరగోళంలో కి నెట్టేశారు. మాడుగుల నియోజకవర్గంలో వీరు ముగ్గురు టికెట్ కోసం పోటీ పడుతూ ఎవరు ప్రయత్నాలు వారు చేసుకుంటున్నారు. రా కదలిరా సభ కోసం తాత్కాలికంగా వీరి ముగ్గురు విభేదాలు పక్కన పెట్టి సభ విజయవంతానికి ఎంతో కృషి చేశారు. ఈ సభలో కచ్చితంగా అభ్యర్థులు ప్రకటించి అస్పష్టతను తొలగిస్తారని కార్యకర్తలు కూడా ఎదురు చూశారు. అందుకు భిన్నంగా చంద్రబాబు వీరు ముగ్గురిలో ఎవరికి ఇచ్చినా.. జనసేనకు ఇచ్చినా మిగిలిన వారందరూ కలిసి గెలిపించాలంటూ తెలపడంతో ఆశావాహులు ముగ్గురికి నిరాశ కలిగించింది. ప్రత్యేకంగా ఈ సభ పార్టీ ఇన్చార్జ్ అధ్యక్షత వహించాల్సి ఉన్నా.. ముగ్గురులో విభేదాలు బయట పడతాయని ఎమ్మెల్సీ చిరంజీవి రావుకు సభ అధ్యక్ష బాధ్యత అప్పగించారు. సభ మర్యాద కోసమైనా పీవీ జి కుమార్ గవిరెడ్డి రామానాయుడు పైలా ప్రసాదరావులను కుర్చీలకు పరిమితం చేశారు తప్ప మాట్లాడే అవకాశం కల్పించకపోవడంతో ముగింత అవమానపరిచినట్లయింది. ముగ్గురిలో ఎవరికి వారు టిక్కెట్ వస్తుందని ఆశపడుతున్న వీరికి పుండు పై కారం చల్లినట్లు జనసేనకు టికెట్ కేటాయించినా కలిసి పనిచేయాలని చెప్పడం వీరు జీర్ణించుకోలేకపోతున్నారు. దీంతో రా కదిలిరా సభ మాడుగుల సీటుపై మరింత గందరగోళం సృష్టించిందని పార్టీ వర్గాలు భావిస్తున్నాయి.

గంటం దొర మనవడు బోడి దొరకు వైద్య సేవలు అందిస్తాం

విశాలాంధ్ర - జీకేవీధి : ప్రధాని నరేంద్ర మోడీ, ముఖ్యమంత్రి వైయస్.జగన్ మోహన్‌రెడ్డిచే సత్కరింపబడిన స్వాతంత్ర్య సమరయోధుడు, గిరిజన యోధుడు గాం గంటం దొర మనవడు బోడి దొర కొంత కాలంగా అనారోగ్యంగా ఉన్నట్లు తమ దృష్టికి వచ్చిందని, ఆయనకు వైద్య సేవలు అందిస్తామని గిరిజన సాంస్కృతిక పరిశోధన, శిక్షణ మిషన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి.చిన్నబాబు అన్నారు. అలాగే కృష్ణదేవి పేటలో స్వాతంత్ర్య సమరయోధుడు అల్లూరి సీతా రామరాజు, గంటం దొర సమాధులు ఉన్న అల్లూరి స్మారక పార్కులో కూలిపోయిన గోడ నిర్మించి, పార్కు అభివృద్ధికి తోడ్పడతానని ఆయన హామీ ఇచ్చారు. మంగళవారం జాతీయ అల్లూరి సీతారామరాజు యువజన సంఘం వ్యవస్థాపక అధ్యక్షుడు పడాల వీరభద్రరావు, కార్యదర్శి శ్యామల వరలక్ష్మి, శివంగి నాగేశ్వరరావు, కార్యవర్గ సభ్యుడు పోతిన వెంకటేశ్వరరావు తదితరులు గిరిజన సంక్షేమ శాఖ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ జి. చిన్న బాబును కలిసి బోడి దొరకు వైద్య సేవలు అందించాలని, అల్లూరి స్మారక పార్కు కూలిపోయిన గోడను నిర్మించి, పార్కు అభివృద్ధికి దోహదపడాలని ఆయనకు ఒక వినతి పత్రాన్ని అందజేయడం జరిగింది. వీటిపై స్పందించిన ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ చిన్నబాబు వెంటనే పాడేరు పిఓ, ఏపీలకు ఫోను చేయడం జరిగింది. బుధవారం పిఓ, ఏపీఓలను స్వయంగా కలిసి వీటి పరిష్కారానికి కృషి చేస్తానని చిన్నబాబు హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గిరిజన సంక్షేమ శాఖ సంచాలకుడు పి. శంకర్రావు తదితరులు పాల్గొన్నారు.

జాపర్ విత్తనాలు వెలుగు ద్వారా కొనుగోలు : ఐటీడీఏ పీఓ గనోరే

విశాలాంధ్ర - రంపచోడవరం : ఏజెన్సీలోని జాఫర్ రైతులు దళారుల దగ్గర మోసపోకుండా జిసిసి వెలుగు ద్వారా కొనుగోలు చేసే విధంగా ప్రతిపాదించడం జరిగిందని రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్టు అధికారి సూరజ్ గానోరే పేర్కొన్నారు మంగళవారం స్థానిక ఐటీడీఏ కార్యాలయ సమావేశపుహాల్లో జాఫ్రా చింతపండు పసుపు కొనుగోలు చేసే విధంగా జిసిసి డివిజనల్ మేనేజర్ తో సీనియర్ మేనేజర్లతో ఎపీడీ వెలుగు డిపీఎంతో పిహెచ్ఓతో ప్రాజెక్ట్ అగ్రికల్చరల్ అధికారితో ప్రాజెక్ట్ అధికారి సమీక్ష సమావేశం నిర్వహించారు ఈ సందర్భంగా రంపచోడవరం ఐటీడీఏ ప్రాజెక్ట్ అధికారి సూరజ్ గానోరే మాట్లాడుతూ ఏజెన్సీలోని జాఫర్ రైతులు పండించిన జాఫర్లు కొనుగోలు చేసే విధంగా తగు చర్యలు తీసుకోవాలని సంబంధిత అధికారులను ఆయన ఆదేశించారు ఐటీడీఏ ద్వారా కొనుగోలు చేసిన జాఫరాలను వివిధ కంపెనీలకు సంబంధించిన ప్రతినిధులతో సంప్రదించి మార్కెట్కు పంపే విధంగా తగు చర్యలు తీసుకోవడం జరుగుతుందని ఆయన తెలిపారు గత సంవత్సరం జాఫరాలు చింతపండు పసుపు ఎన్ని మెట్రీ టన్నులు కొనుగోలు చేసింది ఈ సంవత్సరం ఎన్ని మెట్రి టన్నులు కొనుగోలు చేయుచున్నది తదితర వివరాలు సంబంధిత అధికారులను ఆయన అడిగి తెలుసుకున్నారు ఈ కొనుగోలు చేసిన జాఫరాలు చింతపండు పసుపు ఎక్కడ స్టోరేజీ చేయుచున్నది అదేవిధంగా ఏజెన్సీలో ఎంతమంది జాఫర్ రైతులు ఉన్నది ఇన్ని ఎకరాలలో జాఫర్ సాగు చేయుచున్నది ప్రాజెక్ట్ అధికారి ఆరా తీశారు జాఫర్ రైతులు దళారుల దగ్గర మోసపోకుండా జిసిసి వెలుగు ద్వారా కొనుగోలు చేయుటకు ఆయన ఆరా తీశారు ఈ సమావేశంలో జిసిసి డివిజనల్ మేనేజర్ జి. పార్వతీశ్వరరావు వెలుగు ఎ. శ్రీనివాస రావు ప్రాజెక్ట్ ఆర్టికల్చర్ అధికారి చిట్టిబాబు ప్రాజెక్ట్ అగ్రికల్చరల్ అధికారి రాంబాబు జిసిసి సీనియర్ మేనేజర్లు ముర్ల నాగ వెంకట రాజారెడ్డి జి. చంద్రశేఖర్ డి పి యం పరమేశ్వర రావు వెలుగు యాంకర్ పర్సన్ రామరాజు వెలుగు ఎపిఎం తదితరులు కొనుగోలు పాల్గొన్నారు.

మంత్రి బూతు విమర్శలతో మాడుగుల ప్రజలకు తలబంపులు

టిడిపి సీనియర్ నేత పైలా ప్రసాదరావు

విశాలాంధ్ర - కె కోటపాడు : మండల కేంద్రం తెలుగుదేశం పార్టీ కార్యాలయం లో మండల తెలుగు దేశం పార్టీ ఆధ్వర్యంలో చంద్రబాబు గారి రా కదలిరా బహిరంగ సభను విజయవంతం చేసిన నాలుగు మండలాల తెలుగుదేశం పార్టీ, జన, కార్యకర్తలు, అభిమానులుకి భాగస్వాములైన ప్రతి ఒక్కరికి మాడుగుల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ నాయకులు పైలా ప్రసాదరావు కృతజ్ఞతలు తెలియజేసారు.ఈ సందర్భంగా పైలా మాట్లాడుతూ మాడుగుల నియోజకవర్గంలో తెలుగుదేశం పార్టీకి పెరుగుతున్న ప్రజాదరణ, రా కదలి రా సభకు స్వచ్ఛందంగా తరలివచ్చిన జనసందోహాన్ని చూసి ఓర్వలేక మంత్రి బూడి ముత్యాల నాయుడుకి మతిభ్రమించి మాట్లాడుతున్నారని మాడుగుల నియోజకవర్గం టిడిపి సీనియర్ నాయకులు పైలా ప్రసాదరావు విమర్శించారు. ఆంధ్ర రాష్ట్ర అభివృద్ధిలో ఎన్నో మైలురాళ్లు సాధించిన చంద్రబాబును విమర్శించే కనీస నైతిక అర్హత బూడికి లేదని చెప్పారు. నారా లోకేష్ ను మాడుగులలో పోటీ చేయమని సవాలు విసురుతున్న బూడి తన మందిమాగధుల వాపును చూసుకుని బలుపు అనుకుంటున్నారని అన్నారు. మాడుగులలో తెలుగుదేశం నుంచి ఒక సామాన్య కార్యకర్త నిలబడినా తన ఓటమి ఖాయమనే విషయం బూడికి తెలిసే ఇంతలా గింజుకుంటున్నారని అన్నారు. కార్యక్రమం లో మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు రొంగలి మహేష్, కె.కోటపాడు మాజీ సర్పంచ్ దోకల నరసింహమూర్తి, క్లస్టర్ ఇంచార్జి కన్నూరు సూర్యనారాయణ, పాల్గొన్నారు.

బహిరంగ సభకు తరలిరండి

విశాలాంధ్ర - దుంబ్రిగుడ : ఈ నెల 10న చింతపల్లిలో కాంగ్రెస్ పార్టీ నిర్వ హిస్తున్న బహిరంగ సభకు అధిక సంఖ్యలో కార్యకర్తలు, నాయకులు తరలి రావాలని కాంగ్రెస్ పార్టీ అరకు అసెంబ్లీ నియోజకవర్గ ఇన్చార్జి పాచిపెంట శాంతకుమారి కోరారు. మండలంలోని గుంట సీమలో కాంగ్రెస్ పార్టీ నాయకులు సందర్శించి బహిరంగ సభ విజయవంతం చేయాలని మంగళవారం విస్తృత ప్రచారం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ ఈ బహిరంగ సభకు కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధ్యక్షురాలు వైయస్ షర్మిల హాజరవు తున్నారని చెప్పారు. గతంలో కాంగ్రెస్ పార్టీ హయంలోనే గిరిజన ప్రాంతం అభివృద్ధి జరిగిందన్నారు. కేంద్రం, రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంతోనే ఆదివాసి లకు, ఆదివాసీ యువతకు మంచి భవిష్యత్తు ఉంటుందని చెప్పారు. ఈ బహిరంగ సభకు అరకు అసెంబ్లీ నియోజకవర్గం నుంచి అధిక సంఖ్యలో కార్యకర్తలు నాయకులు పాల్గొని జయప్రదం చేయాలని ఆమె కోరారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పి చిన్నస్వామి, సోమేశ్వరరావు, జగన్నాథం, మితుల, పద్మ, కార్యకర్తలు పాల్గొన్నారు.

ఫీజు చెల్లించని విద్యార్థులకు తత్కాల్ పథకం

విశాలాంధ్ర - హుకుంపేట : ఇంటర్మీడియట్ పబ్లిక్ పరీక్ష ఫీజు చెల్లించని విద్యార్థులకు తత్కాల్ పథకం ద్వారా అదనపు రుసుముతో ఈ నెల 10వ తేదీ సాయంత్రం 5 గంటలు లోగా చెల్లించడానికి ప్రభుత్వం అవకాశం కల్పించిందని స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపాల్ కే.సింహాద్రినాయుడు తెలిపారు. మంగళవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడుతూ ఇప్పటివరకు పరీక్ష ఫీజు చెల్లించని ఇంట ర్మీడియట్ రెగ్యులర్, ప్రైవేట్ విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వి ని యోగ చేసుకోవాలని ఆయన కోరారు.

డ్వాక్రా మహిళలకు నాలుగో విడత ఆసరా పంపిణీ

విశాలాంధ్ర - కశింకోట : మండలంలోని డ్వాక్రా సంఘం మహిళలకు నాలుగో విడత ఆసరా పంపిణీ కార్యక్రమం పండగ వాతావరణం లో నిర్వహించారు. స్థానిక కశింకోట ఎంపీడీవో కార్యాలయ ప్రాంగణంలో మంగళవారం జరిగిన డ్వాక్రా సంఘాల సదస్సు ఎంపీపీ కలగా లక్ష్మీ గున్నయ్య నాయుడు అధ్యక్షతన నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా మలసాల భరత్ కుమార్ విచ్చేశారు. ఈ కార్యక్రమంలో మండలంలో 1537 డ్వాక్రా సంఘాలకు 15,805 గ్రూప్ సభ్యులకు 13.27.38000 కోట్ల రూపాయలు ఆసరా చెక్కులను అందజేశారు. ఈ సందర్భంగా అనకాపల్లి నియోజకవర్గ ఇన్చార్జ్ మలసాల భరత్ కుమార్ మాట్లాడుతూ చంద్రబాబు నాయుడు 15 సంవత్సరాలు ముఖ్యమంత్రిగా పనిచేసి నవరత్నాలు లాంటి పథకాలు పెట్టిన చరిత్ర లేదన్నారు. ముఖ్యమంత్రి జగన్ మోహన్ రెడ్డి పథకాలు చూసి తెలుగుదేశం పార్టీ నాయకులు జీర్ణించుకోలేకపోతున్నాను అని తెలిపారు. మండలంలో 30 సంవత్సరాలు రాజకీయ అనుభవం ఉన్న మలసాల రమణారావు, ధనమ్మ దంపతులు వారసుడిగా మీ అందరివాడిగా మీ ముందుకు వచ్చాను మీ అందరి ఆశీస్సులు కావాలన్నారు. ఈ అమూల్యమైన అవకాశాన్ని ఇచ్చిన ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి కి సర్వదా కృతజ్ఞుడిని అన్నారు. జగన్మోహన్ రెడ్డిని మరలా ముఖ్యమంత్రిని చేసి మరిన్ని పథకాలు మీరు అందుకోవాలన్నారు. ఎక్కడ నుండి వచ్చిన ఇతరులను గెలిపించారు. స్థానికుడిని మీ వాడిని మీ కుటుంబ సభ్యునిగా భావించి రాబోయే సార్వత్రిక ఎన్నికలలో నన్ను గెలిపించి మంచి మెజార్టీ ఇస్తారని కోరారు. ఈ కార్యక్రమంలో జిల్లా అధికార ప్రతినిధి మళ్ళ బుల్లిబాబు,వైసిపి నాయకులు డాక్టర్ విష్ణు మూర్తి, వైసిపి పార్టీ రాష్ట్ర నాయకులు దంతులూరి దిలీప్ కుమార్, జడ్పిటిసి దంతులూరి శ్రీధర్ రాజు, అనకాపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ గొల్లవిల్లి శ్రీనివాస రావు, వైస్ చైర్మన్ కరక సోమినాయుడు, మార్కెట్ కమిటీ, మండల పార్టీ అధ్యక్షులు మలసాల కిషోర్, వైస్ ఎంపీపీ పెంటకోట జ్యోతి శ్రీనివాసరావు, లగిశెట్టి గణేష్ , సర్పంచ్ మంత్రి జయరజిని, మలసాల కుమార్ రాజ్, ఏరియా కో.. ఆర్డినేటర్ ధర్మా రావు ఏపీఎం శ్రీనివాసరావు మండల సమైక్య అధ్యక్షురాలు లక్ష్మి, తదితరులు పాల్గొన్నారు. అధిక సంఖ్య లో డ్వాక్రా మహిళలు, వాలంటరీలు, సచివాలయం సిబ్బంది పార్టీ అభిమానులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

బాలల హక్కుల పరిరక్షణలో అధికారులంతా భాగస్వామ్యం కావాలి

రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : బాలల హక్కుల పరిరక్షణలో అధికారులంతా భాగస్వామ్యం కావాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్(ఎస్సిపిసిఆర్)చైర్ పర్సన్ కేసలి అప్పారావు,సభ్యులు జంగం రాజేంద్ర ప్రసాద్, గొండు సీతారాం లు అన్నారు. మంగళవారం విశాఖ నగరం లోని రాయల్ ఫోర్ట్ హొటల్ లో విశాఖ పట్నం, అనకాపల్లి,అల్లూరి సీతారామరాజు జిల్లా, విజయనగరం, మన్యం,శ్రీకాకుళం జిల్లాల స్త్రీ,శిశు సంక్షేమ శాఖ, బాలల సంరక్షణ విభాగాలు, కార్మిక శాఖ,విద్యా శాఖ, పోలీసు శాఖ,వైద్య ఆరోగ్య శాఖ, గ్రామీణ అభివృద్ధి శాఖ, బి.సి.వెల్ఫేర్,ట్రైబల్ వెల్ఫేర్, సాంఘిక సంక్షేమ శాఖల అధికారులు,బాలలతో కలసి పని చేస్తున్న స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులుతో చైల్డ్ రైట్స్ అడ్వకసీ ఫౌండేషన్ సమన్వయంతో జరిగిన ప్రాంతీయ సదస్సులో జ్యోతి ప్రజ్వలన అనంతరం వీరు మాట్లాడారు. ఉత్తరాంధ్ర జిల్లాల్లో ఇటీవల కాలంలో నమోదైన బాలకార్మిక కేసులు ఎన్ని, వీరికి ప్రభుత్వం అందిస్తున్న మ్యాచింగ్ గ్రాంట్ పై ఎటువంటి చర్యలు చేపట్టారు, లబ్ది పొందిన వారి పూర్తి వివరాలపై కార్మిక శాఖాధికారులు నుండి ఆరా తీశారు. అలాగే ఈ ఆరు జిల్లాల్లో గత రెండేళ్లుగా జరిగిన బాల్య వివాహాల కేసులు ఎన్ని నమోదు జరిగాయి,పోలీసులు ఎన్ని ఎఫ్ ఐ ఆర్ లు బుక్ చేశారు,బాల్య వివాహాల చట్టంపై ఎన్ని అవగాహనా కార్యక్రమాలు చేపట్టారో చర్చించారు,పోక్సో కేసులు నమోదు చేశారు,ఆయా కేసుల్లో జన్మించిన పిల్లలకు జనన ధృవీకరణ పత్రాలు జారీ చేయడంలో ఎదురౌతున్న సమస్యలపై వైద్య ఆరోగ్య శాఖ, స్త్రీ, శిశు సంక్షేమశాఖ, విద్యా శాఖల సమన్వాయంపై అధికారులుతో చర్చించారు. అలాగే కార్పొరేట్, ప్రైవేటు పాఠశాలల్లో బాలల హక్కుల ఉల్లంఘనలు ఏ రూపంలో పాల్పడుతున్నారు, విద్యా శాఖ,చైల్డ్ లైన్ విభాగం, స్త్రీ, శిశు సంక్షేమశాఖలు సమన్వయంతో ఎలా వీటిని అధిగమిస్తున్నారో కూలంకషంగా చర్చించారు, అలాగే మరిన్ని బాలల హక్కులు వారి సంక్షేమంపై ప్రభుత్వ శాఖల సహకారం, నిరాసక్తత వ్యక్తపరుస్తున్న అధికారుల వివరాలు సేకరించారు. ఇటువంటి అధికారులు తప్పనిసరిగా సహకరించాల్సిందిగా ఆదేశాలు జారీ చేశారు. అలాగే గిరిజన ప్రాంతాల్లోని వివిధ సంక్షేమ హాస్టళ్లలో విద్యార్థులకు అందుతున్న సుచి,సుభ్రతతో భోజనం అందుతున్న తీరు తెన్నులు, ప్రభుత్వం నుండి అందుతున్న సహాయ సహకారాలు, అధికారులు సమన్వయంపై చర్చించారు. గిరిజన ప్రాంతాల్లో గైర్హాజరవుతున్న ఉపాధ్యా యులు, నాన్ టీచింగ్ ఉద్యోగుల వివరాలపై ఆరా తీశారు. ఈ సందర్భంగా అప్పారావు, రాజేంద్ర ప్రసాద్, సీతారాంలు మాట్లా డుతూ రాష్ట్ర వ్యాప్తంగా అన్ని శాఖల అధికారులు సమన్వయంతో బాలల హక్కులు గెలవాలి,వారి సంక్షేమం శత శాతం నెరవేరాలనే ఏకైక ధ్యేయంతో పాటు చర్చించిన వివిధ అంశాలతో ప్రభుత్వానికి వివిధ సిఫారసులు చేయనున్నామని అన్నారు. చైల్డ్ రైట్స్ అడ్వకసి ఫౌండేషన్ ప్రోగ్రాం డైరెక్టర్ ఫ్రాన్సిస్ తంబి మట్లాడుతూ రాష్ట్రంలో బాలల హక్కుల పరిరక్షణ,చట్టాలపై అవగాహన కల్పించే దిశగా ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్ర బాలల హక్కుల పరిరక్షణ కమిషన్,రాష్ట్ర ప్రభుత్వ శాఖల సమన్వయంతో ప్రాంతీయ స్థాయి సదస్సులు నిర్వహిస్తున్నట్టు తెలిపారు. ఈ సదస్సుకు స్త్రీ,శిశు,సంక్షేమ శాఖ ఆర్జేడీ జి.చిన్మయి దేవి అధ్యక్షత వహించగా శ్రీకాకుళం, విజయనగరం,విశాఖ జిల్లా చైల్డ్ వెల్ఫేర్ కమిటీ చైర్ మెన్లు,ఆరు జిల్లాల ఐసిడిఎస్ ప్రాజెక్ట్ డైరెక్టర్లు,కార్మిక శాఖ ఉప కమిషనర్లు, వైద్య,ఆరోగ్య శాఖాధికారులు, విద్యా శాఖాధికారులు, డిఆర్డిఎ అధికారులు, సాంఘిక సంక్షేమ శాఖాధికారులు, బిసి, ఎస్సీ, ఎస్టీ సంక్షేమ శాఖల అధికారులు, జిల్లా బాలల సంరక్షణ అధికారులు, పోలీసు శాఖాధికారులు తదితరులు పాల్గొన్నారు.

ఒక్క క్షణం వారి వారి మనస్సాక్షిగా ప్రశ్నించు కున్నారా?

విశాలాంధ్ర - సింహాచలం : ఉత్తరాంధ్ర ఆరాధ్య దైవం శ్రీవరాహలక్ష్మీ నృసింహ స్వామివారి ఆలయంలో భద్రత నిమిత్తం 2017-18 మధ్యలో కొంత మొత్తం దాతల సహకారం, దేవస్థానం అధికారులు లక్షల రూపాయిలు ఖర్చు చేసి కొనుగోలు చేసిన 6 డోర్ మెటల్ డిటెక్టర్లు , హ్యాండ్ మెటల్ డిటేక్టర్లు 4 కొనుగోలు చేశారు. ప్రస్తుతం అవి కేశఖండన శాల ఎదురుగా 3 డోర్ మెటల్ డిటెక్టర్ లు ఓమూల విసిరివేశారు . దాతలు ఏ వస్తువైనా విరాళం అందజేసేంత వరకు వారి భాద్యత పిదప వాటి నిర్వహణ ఆలయ సిబ్బంది, పర్యవేక్షణా అధికారులది కాదంటారా ? 2020లో పాత తలుపులకు ఇత్తడి రేకు తాపడం చేసి ఉండేది. నీలాద్రి గుమ్మం ద్వారాలకు స్వర్ణ రేకులను చేయిస్తామని దాత ముందుకు వచ్చారు. ఆయనకు సరైన గౌరవం దక్కక ఆపని కాస్త అటకెక్కింది. ఇత్తడి గుర్రం ఎక్కడుందో తెలియదు), వరహరూపం (ఇత్తడి) విగ్రహం, పలు బంగారు, వెండి, ఇత్తడి, వాహనాలు ఇలా అనేక విరాళాలు ఇచ్చిన దాతలు గగ్గోలు పెడుతున్నారని భక్తులు, స్థానికులు అంటున్నారు. సిబ్బందిని , అధికారులను అందరిని ఓ తాటిపైకి తెచ్చేందుకు ప్రస్తుత ఈ ఓ అప్పుడప్పుడు తన కార్యాలయంలో సమావేశాలు ఏర్పాటు చేస్తున్నారు. అందుకు కారణం అక్కడ ఉన్న కొద్దీ సేపైనా అధికారులు మనస్పర్థలు లేకుండా ఒకరితో ఒకరు మాట్లాడుకుని సమన్వయంతో విధులు నిర్వహిస్తారని ఈ ఓ ఆశ. అంతే కానీ వారిని ఇబ్బంది పెడదామని కాదు సుమా. ఇక దర్శనాల విషయానికి వస్తే ఎంతసేపు ఆలయ ఉన్నతాధికారులకు, దర్శనాలకు వచ్చే వారికి పాలిష్ సేవ చేయటం తప్పా తీసుకుంటున్న జీతానికి స్వామివారికి నిజమైన సేవ ఎంతవరకు చేస్తున్నాం, అని ఏనాడైనా ఒక్క క్షణం వారి వారి మనస్సాక్షిగా ప్రశ్నించు కున్నారా? అని కొందరు ఉద్యోగులు అంటున్నారు. పూర్వం ఆలయ అభివృద్ధికి ఎంతో మంది దాతలు స్థిర, చర, ధన, వస్తు రూపేణా విరాళాలు ఇచ్చేవారు, ఇస్తున్నారు కూడాను. అటువంటి వారి పట్ల అధికారులు, సిబ్బంది చిన్న చూపు చూడటం ఎంతవరకు సమంజసం అని భక్తుల వాదన. ఎంతసేపు వి.ఐ.పి, వి.వి.ఐ.పిల సేవ, లేదంటే తమకు ఏమైనా ఫలానా దానివాలని లాభం కలసి వస్తుందా లేదా అనే ఆలోచనతో విధులు ఆలయం లో నిర్వహిస్తారు తప్పా? దేవునికి, ఆలయానికి పనికి వచ్చే పనులు చేయరని భక్తులు అంటున్నారు.

పార్టీ బలోపేతానికి కృషి చేస్తాం

విశాలాంధ్ర - నక్కపల్లి : గత 7 సంవత్సరాలుగా పాయకరావుపేట నియోజకవర్గంలో జనసేన పార్టీ కోసం నిరంతరం పనిచేస్తున్నామని, రానున్న ఎన్నికలలో జన సైనికులుగా పార్టీ బలోపేతానికి కృషి చేస్తామని తెలిపారు. ఈ మేరకు మంగళవారం స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో జనసేన జిల్లా పార్టీ సెక్రటరీ ఆకేటి గోవిందరావు, జిల్లా జాయింట్ సెక్రటరీ కురందాసు అప్పలరాజు, ఎస్.రాయవరం ముఖ్య నాయకులు బాబూరావు మాస్టర్‌లు స్థానిక విలేకరులతో మాట్లాడుతూ తెలుగుదేశం పార్టీతో పొత్తులో భాగం గత 7 సంవత్సరాలుగా పాయకరావుపేట నియోజకవర్గంలో అత్యంత జనసేన పార్టీ కోసం సేవా కార్యక్రమాలతో పాటు యువతకు అండగా నిలిచి జనసేన పార్టీ రాష్ట్ర కార్యదర్శి బోడపాటి శివదత్ నియోజకవర్గంలో పార్టీ కోసం పని చేస్తున్నారని, అటువంటి వారికి పాయకరావుపేట నియోజకవర్గంలో ఉమ్మడి అభ్యర్థిగా రానున్న ఎన్నికలలో సీటు కేటాయించాలన్నారు. పొత్తులో భాగంగా తెలుగుదేశం పార్టీ అనితకి సీటు కేటాయిస్తే, జనసేన పార్టీ సిద్ధాంతలకు లోబడి ఆమె కోసం పనిచేస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆ పార్టీ నాయకులు పాము గణేష్, ఎలమంచిలి చంద్రరావు, పిక్కి స్వామి, పిక్కి గోవిందు, చిన్న, కురందాసు రమణ, పొన్నాడ భూలోక, పిక్కి తాతాజీ, మంగబాబు, రమణ, బంగ్రారాజు తదితరులు ఉన్నారు.

రా కదలిరా సభ విజయవంతంపై హర్షం

విశాలాంధ్ర - వి. మాడుగుల : కె.కోటపాడు మండలంలో జరిగిన చంద్ర బాబు రా కదలిరా సభను విజయవంతం చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామని టీడీపీ, జనసేన నాయకులు అన్నారు. మాడుగుల తెలుగు దేశం పార్టీ కార్యాలయంలో సమావేశమయ్యారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చంద్రబాబు సభకు విశేష స్పందన వచ్చిందన్నారు. ఈ సభ విజయానికి టీడీపీ, జనసేన శ్రేణులే కారణమన్నారు. విజయవంతం చేసిన వారందరికి కృతజ్ఞతలు తెలియజేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీపీ పుప్పాల అప్పల రాజు, క్లస్టర్ ఇంచార్జిలు పుప్పాల రమేష్, గొల్లవెల్లి శ్రీరామ్మూర్తి, మాడుగుల టౌన్ ప్రెసిడెంట్ రంజిత్ వర్మ, యూనిట్ ఇంచార్జిలు లెక్కల కాసుబాబు, జెల్లీ.సూర్యప్రకాష్‌రావు, తెలుగు యువత అధ్యక్షులు వడ్డి రాజ్‌కుమార్, బూత్ ఇంచార్జిలు పిఎస్ఎన్ రాజు, గండి మణికంఠ, రాంబాబు, జనసేన నాయకులు రొబ్బా, మహేష్, ఉమ్మడి జిల్లా సంయుక్త కార్యదర్శి ఇల్లపు రమేష్, మాడుగుల అధ్యక్షులు రాకేటి నూకరాజు, వైస్ ప్రెసిడెంట్, దర్మిశెట్టి అప్పలరాజు, కోశాధికారి మువ్వలశివ పాల్గొన్నారు.

కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా గూనూరు వెంకట్రావు

విశాలాంధ్ర - చోడవరం : కాంగ్రెస్ పార్టీ ఏఐసీసీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా అనకాపల్లి జిల్లా చోడవరానికి చెందిన గూనూరు వెంకటరావు నియమితులైనట్లు అధికార వర్గాలు వెల్లడించాయి. ఈ మేరకు వెంకట రావు మంగళ వారం మీడియా తో మాట్లాడుతూ ఏ.పీ.సీ.సీ అధ్యక్షురాలు వై.ఎస్. షర్మిలరెడ్డి, ఏ.పి.సి.సి. ఇంచార్జ్ మాణిక్యం ఠాకూర్ ఆదేశాలు తో గూనూ రు వెంకట రావును కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర అధికారి ప్రతినిధి గా నియమించినందుకు, మరియు ప్రెస్ -మీడియా చైర్మన్ ఎస్.తులసి రెడ్డికి హృదయ పూర్వక కృతజ్ఞతలు మరియు ధన్యవాదములు తెలియజేశారు. జిల్లాలో కాంగ్రెస్ పార్టీని బలోపేతం చేయడానికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తాను అని పత్రికా ముఖంగా ప్రమాణం చేసి, చెప్పారు.

నేడు జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : జన స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ ఫిబ్రవరి 7, 2024 బుధవారం నాడు ముఖ విలువ రూ. 10 కలిగిన తమ ఈక్విటీ షేర్ల ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ కోసం బిడ్‌లను తెరవనుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ మంగళవారం, ఫిబ్రవరి 6, 2024. ఆఫర్ సబ్స్క్రిప్షన్ కోసం ఫిబ్రవరి 7, 2024 బుధవారం తెరవబడుతుంది. శుక్రవారం, ఫిబ్రవరి 9, 2024న ముగుస్తుంది. ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 393 నుండి రూ. 414గా నిర్ణయించబడింది. కనిష్టంగా 36 ఈక్విటీ షేర్లు మరియు ఆ తర్వాత 36 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు. ప్రీ-ఐపిఓ ప్లేస్‌మెంట్, 2,608,629 ఈక్విటీ షేర్‌ల వరకు అమ్మకానికి సంబంధించిన ఆఫర్‌ను సర్దుబాటు చేసిన తర్వాత రూ. 4,620.00 మిలియన్ల వరకూ తాజా ఇష్యూతో కూడిన ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్ ద్వారా నిధులను సేకరించాలని బ్యాంక్ యోచిస్తోంది. ఈ ఆఫర్‌లో అర్హత కలిగిన ఉద్యోగులు సబ్‌స్క్రిప్షన్ కోసం గరిష్టంగా రూ. 135.00 మిలియన్ల రిజర్వేషన్‌ను కలిగి ఉంటుంది.

బొత్స ఝాన్సీకి అభినందనలు వెల్లువ

విశాలాంధ్ర బ్యూరో - విశాఖపట్నం : విశాఖపట్నం పార్లమెంట్ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ సమన్వయకర్తగా నియమితులైన బొత్స ఝాన్సీ ని కలసి పలువురు అభినందనలు తెలిపారు. రెండుసార్లు పార్లమెంటు సభ్యురాలుగా, విజయనగరం జిల్లా పరిషత్ చైర్మన్ గా సేవలందించిన బొత్స ఝాన్సీ విశాఖపట్నం పార్లమెంట్ అభ్యర్థిగా రావడం విజయానికి సాంకేతమని వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు, నాయకులు పేర్కొన్నారు. గత రెండు రోజులుగా ఝాన్సీ నివాసంలో పలువురు నాయకులు కలసి అభినందనలు తెలియజేశారు. మంగళవారం కలిసిన వారిలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ విశాఖపట్నం జిల్లా ప్రధాన కార్యదర్శి నీలాపు వెంకటరమణారెడ్డి, హొటల్ మర్చంట్ అసోసియేషన్ కోశాధికారి సంజీవరెడ్డి, బాబా రీడింగ్ రూమ్ అధ్యక్షులు ఈశ్వర రెడ్డి, రెడ్డిక కార్పొరేషన్ డైరెక్టర్ బోర కుమార రెడ్డి, దల్లి రామకృష్ణ రెడ్డి,శివకుమార్ రెడ్డి తదితరులున్నారు.

నేడు ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో మెగా జాబ్ మేళా

విశాలాంధ్ర - పెందుర్తి : స్థానిక ఆదర్శ్ డిగ్రీ కళాశాలలో బుధవారం మెగా జాబ్ మేళా జరుగుతుందని కళాశాల ప్రిన్సిపాల్ ఎన్ ఇ ఫ్లోరా తెలియజేశారు. ఉదయం 9.30 గంటలకు ప్రారంభమయ్యే ఈ జాబ్ మేళాలో ఐసీఐసీఐ బ్యాంక్ ఇంటర్వ్యూస్ కండక్ట్ చేస్తున్నారవి తెలిపారు. డిగ్రీ బిఎస్సీ, బీసీఏ, బీకాం, బీబీఏ పాస్ ఔట్స్, డిగ్రీ ఫైనల్ ఇయర్ స్టూడెంట్స్ కూడా అర్హులని చెప్పారు. జీతం ఏడాదికి 2.6 లక్షల నుండి 3.0 లక్షలు వర్క్ ప్లేస్ ఏపీ, తెలంగాణ అని, 25 సంవత్సరాల లోపు గలవారు హాజరు కావాలని సూచించారు. ఈ జాబ్ మేళాకు రెస్యూమ్, ఆధార్ కార్డ్, పాస్ పోర్ట్ ఫొటోస్, సర్టిఫికెట్, మార్క్స్ లిస్ట్ తీసుకుని స్థానిక ఆదర్శ్ కళాశాల డీజీ సెమినార్ హాలు వద్ద హాజరుకావాలని కళాశాల సెక్రటరీ టి థియోఫిలాస్ ఆశావహులను కోరారు. ఈ సువర్ణ అవకాశాన్ని యువత వినియోగించుకోవాలని, ఉద్యోగ అవకాశాలు కల్పించడంలో ఆదర్శ్ డిగ్రీ కళాశాల ఎల్లప్పుడూ ముందువుంటుందని ఆయన తెలిపారు.

ప్లే స్కూల్ ప్రారంభించిన మండల విద్యార్థి విభాగం అధ్యక్షులు రౌతు శ్రీను

విశాలాంధ్ర - ఆనందపురం : ఆనందపురం మండలం విద్యార్థి విభాగం అధ్యక్షులు, విశాఖ జిల్లా గ్రీవెన్స్ సెక్రెటరీ రౌతు శ్రీను ముఖ్య అతిథిగా మంగళవారం కొమ్మాది ఎంవిఎల్ బృందావన్ స్వయం కృషి నగర్, లిటిల్ వండర్ వింగ్స్ ప్లే స్కూల్ ను 5వ వార్డ్ టిడిపి కార్పొరేటర్ మొల్లి హేమలత, వైఎస్ఆర్సిపి సెక్రెటరీ ప్రసాద్, ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థి దశ నుంచే పిల్లలు అన్ని నేర్చుకోవాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో చైర్మన్ సాయికుమార్, ప్రిన్సిపల్ టి.శిరీష,టీడీపీ 5వ కార్పొరేటర్ మొల్లి హేమలత, వైఎస్సార్సీపీ 6 వ వార్డ్ సెక్రెటరీ పోతిన ప్రసాద్, కోర్రాయి సురేష్ తదితరులు పాల్గొన్నారు.

యువత ఆత్మవిశ్వాసంతో ముందడుగు వేయాలి

మోటివేషనల్ స్పీకర్ నిక్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : యువతరం ఆత్మవిశ్వాసంతో అడుగేస్తే ప్రపంచాన్ని మార్చే శక్తిని అందిపుచ్చుకుంటారని ప్రపంచ ప్రఖ్యాత వ్యక్తిత్వ వికాస ప్రసంగకర్త (మోటివేషనల్ స్పీకర్) నిక్ అన్నారు. మంగళ వారం ఏయూ ఇంజనీరింగ్ కళాశాల మైదానంలో అశేష సంఖ్యలో హాజరైన యువతను ఉద్దేశించి ఆయన ప్రసంగించారు. ముందుగా హలో వైజాగ్ అంటూ తన ప్రసంగాన్ని ప్రారంభించారు. తనకు లభించిన గౌరవంగా తాను దీనిని భావిస్తానన్నారు. తక్కువ సమయంలో సమాచారం ఇచ్చినా ఏయూ చేసిన ఏర్పాట్లకు కృతజ్ఞతలు తెలిపారు. రాష్ట్ర ముఖ్యమంత్రి వై.ఎస్ జగన్ మోహన రెడ్డి మంచి స్ఫూర్తి ప్రదాతగా నిలుస్తున్నారన్నారు. ఏపిని రోల్ మోడల్ గా తీర్చిదిద్దడానికి ఆయన చేస్తున్న కృషిని అభినందించారు. భారత్ కి మళ్లీ, మళ్లీ రావడానికి తాను ఎప్పుడూ సిద్ధంగా ఉంటానన్నారు. భవిష్యత్తులో తాను తన కుటుంబంతో కలసి భారత్ వస్తానన్నారు. జీవితంలో ఉన్నతమైన కలలను కనాలని వాటిని సాకారం చేసుకోవడానికి కష్టపడాలన్నారు. తాను చిన్నతనంలో ఆరేళ్ల వయసులో బొమ్మలు కొనుక్కోవడానికి సొంతంగా పనిచేసి డబ్బులు సంపాదించిన సందర్భాన్ని వివరించారు. ఏయూ వీసీ ఆచార్య పి.వి.జి.డి ప్రసాద రెడ్డి మాట్లాడుతూ అద్భుతమైన సిటీ ఆఫ్ డెస్టినీలో ఏర్పాటైన ఏయూ నేడు ఎందరికో జీవితాలను అందించిందన్నారు. కార్యక్రమంలో భాగంగా ముందుగా వేదికపై ప్రదర్శించిన శాస్త్రీయ నృత్యాలు, ఏయూ రంగస్థల విభాగం విద్యార్థుల మైమ్ ప్రదర్శన, సాంస్కృతిక కార్యక్రమాలు అలరించాయి. కార్యక్రమంలో పెద్దసంఖ్యలో ఏయూ విద్యార్థులు, ఉత్తరాంధ్ర జిల్లాలకు చెందిన యువత పెద్దసంఖ్యలో పాల్గొన్నారు. కార్యక్రమంలో ఏయూ రిజిస్ట్రార్ ఆచార్య ఎం జేమ్స్ స్టీఫెన్, ప్రిన్సిపాల్స్, డీన్లు, అధికారులు పాల్గొన్నారు.

కొండరెడ్ల గ్రామంలో ఆరోగ్య శిబిరం

విశాలాంధ్ర - చింతూరు : చింతూరు మండలం లోనీ ఏడుగురాళ్ల పల్లి గ్రామ పంచాయతీలో గల కొండరెడ్డి గ్రామమైన మామిళ్ళ బండ గ్రామంలో మంగళ వారం వైద్య అధికారి డా. విశ్వ చైతన్య ఆధ్వర్యంలో సిబ్బంది తో వైద్య శిబిరం నిర్వహించడం. ఈ వైద్య శిబిరం లో గర్భిణీ లను, బాలింతలను, మరియు పిల్లలను పరీక్షించడం జరిగింది. 4 మరియు 5వ సారి గర్భం ధరించిన మహిళలకు కుటుంబ నియంత్రణ గురించి అవగాహన కల్పించడం జరిగింది.సికిల్ సెల్ అనేమియా గురించి అవగాహన సదస్సు మరియు పరీక్షలు నిర్వహించడం జరిగింది. ఆయుష్మాన్ భవ, ఆరోగ్య శ్రీ కార్డ్స్ యొక్క ఉపయోగాలు తెలియజేయడం జరిగింది. వాలంటీర్ ద్వారా ఆరోగ్య శ్రీ కార్డు పంపిణీ చేసారు.4 సంవత్సరాల బాలుడికి క్వాషియోర్కర్ సమస్య అని గుర్తించి సి హెచ్ సి-చింతూరు లో ఉన్నటువంటి యన్ ఆర్ సి కి రెఫెర్ చేయడం జరిగింది.ఈ వైద్య శిబిరం లో 25 మంది కి రక్త పరీక్షలు, జ్వరం ఉన్న వారికి రక్త నమూనాలు సేకరించి వైద్యం అందించారు. ఈ వైద్య శిబిరం లో డాక్టర్. యన్.విశ్వ చైతన్య , హెచ్.వి వనజ కుమారి, ఫార్మసిస్ట్ శాంతి, హెల్త్ అసిస్టెంట్స్ కోటేశ్వరరావు, సంజీవరావు, విజయ్, శాంతి, స్వరూప, లలిత, కవిత మరియు అంగన్వాడీ వర్కర్, ఆశా, వాలంటీర్ పాల్గొన్నారు.

మిడ్డే మీల్ కోసం జోలు పట్టిన వర్కర్లు...

విశాలాంధ్ర - దేవీపట్నం : పాఠశాల విద్యార్థులు కోసం జగనన్న గోరుముద్దలో మధ్యాహ్న భోజన పథకానికి బియ్యం కొరత తో పథకం నీరుగారుతున్న వైనం విధితమే. రంపచోడవరం డివిజన్ ఏడు మండలాలతో పాటు విలీన మండలాల్లో నాలుగు మండలాల్లో గత నాలుగు నెలలుగా బియ్యం కొరత ఇంప్లిమెంట్ ఏజన్సీ లను వెంటాడుతున్న విషయం విధితమే. దేవీపట్నం మండలం డి ఎన్ పాలెం పంచాయితీ పెద్దూరు గ్రామంలో వంట కు సంచి పట్టి ఇంటింటికి వెళ్లి బియ్యం అడుగుకు వచ్చి పిల్లలకు వండి పెడుతున్న దుస్థితి ఏర్పడింది. దీనిపై సర్వత్రా విమర్శలు విన్పిస్తున్నాయి. ఇప్పటికే కాలం చెల్లిన నాణ్యత లేని చిక్కీలు కంపు కొడుతున్న గుడ్లు సరఫరా తో విమర్శలు మూటగట్టుకుంటున్న విద్యాశాఖ అధికారులు పిల్లలకు సంపూర్ణ పౌష్టికాహారం అందించటంలో పూర్తిగా విఫలమయిందని చెప్పొచ్చు.ఇంప్లిమెంట్ ఏజన్సీ లకు నాలుగు నెలలుగా జీతాలు లేక రోడ్డు ఎక్కుతుంటే పిల్లలకు వండి పెట్టడానికి బియ్యం కోసం ఇంటింటికి తిరగటం ఇంకా దారుణం. పరిస్థితులను చక్కదిద్దాలని తల్లిదండ్రులు కోరుతున్నారు.

గ్రామాభివృద్ధిపై ప్రభ్యుత్వం ప్రత్యేక దృష్టి

విశాలాంధ్ర - హుకుంపేట : గ్రామలభివృద్దికి ప్రభుత్వం ప్రత్యేక దృష్టి పెట్టిందని,గ్రామల్లో ముమ్మరం గా అభివృద్ధి పనులు జరుగుతుంద ని ఎంపిపి కూడా రాజుబాబు అన్నా రు. మంగళవారం మండలంలోని తడిగిరి పంచాయితీ ఒంటిపుట్టు, తీగలవలస పంచాయితీ కరకపుట్టు గ్రామల్లో మండల పరిషత్ నిధులతో రూ.7లక్షల వ్యయంతో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన కొబ్బరికార కొట్టి పనులను ప్రారంబించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామలభివృద్దే లక్ష్యంగా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మండల పరి షత్ నిధులతో గ్రామల్లో సీసీ రోడ్లు డ్రైనేజీ.మంచినీరు పథకాలు తది తర అభివృద్ధి పనులు మండల పరి షత్ నిధులతో రూ. 7లక్షల వ్యయం తో సీసీ రోడ్డు నిర్మాణానికి ఆయన కొబ్బరి కాయ కొట్టి పనులను ప్రారం బించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతు గ్రామలభివృద్దే లక్ష్యం గా ప్రభుత్వం పని చేస్తుందన్నారు. మండల పరిషత్ నిధులతో గ్రామల్లో సీసీ రోడ్లు డ్రైనేజీ,మంచినీరు పథకా లు తదితర అభివృద్ధి పనులు ము మ్మరంగా చేపడుతున్నట్లు తెలిపా రు. ఈ కార్యక్రమంలో జిల్లా వ్యవసా య సలహా మండలి సభ్యులు ఎం విశ్వేశ్వరరావు, పంచాయతీ రాజ్ ఏఈ ఎస్ సంజీవరావు, సచివాల యం ఇంజనీరింగ్ అసిస్టెంట్ లక్ష్మి ఎంపిటీసి పరదాని భీమ్ లింగే శ్వరరావు. తదితరులు పాల్గొన్నారు.

క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ పబ్లిక్ ఆఫర్ విడుదల

విశాలాంధ్ర/ విశాఖపట్నం : క్యాపిటల్ స్మాల్ ఫైనాన్స్ బ్యాంక్ లిమిటెడ్ , ఫిబ్రవరి 7, 2024, బుధవారం నాడు రూ. 10 ముఖ విలువ కలిగిన ఈక్విటీ షేర్ల ఇనిషియల్ పబ్లిక్ ఆఫర్‌ను ప్రారంభిస్తుంది. యాంకర్ ఇన్వెస్టర్ బిడ్డింగ్ తేదీ మంగళవారం, ఫిబ్రవరి 6, 2024. ఆఫర్ సభ్యత్వం కోసం ఫిబ్రవరి 7, 2024 బుధవారం తెరవబడుతుంది మరియు శుక్రవారం, ఫిబ్రవరి 9, 2024న ముగుస్తుంది.ఆఫర్ యొక్క ప్రైస్ బ్యాండ్ ఒక్కో ఈక్విటీ షేరుకు రూ. 445 నుండి రూ. 468 వరకు నిర్ణయించబడింది. కనిష్టంగా 32 ఈక్విటీ షేర్లు మరియు ఆ తర్వాత 32 ఈక్విటీ షేర్ల గుణిజాలలో బిడ్లు వేయవచ్చు.ఇనీషియల్ పబ్లిక్ ఆఫర్‌లో ఈక్విటీ షేర్‌ల యొక్క తాజా ఇష్యూ రూ. 4,500 మిలియన్ రూ. 450 కోట్లు మరియు షేర్‌హోల్డర్‌ల వాటాల విక్రయాల ద్వారా 1,561,329 వరకు ఈక్విటీ షేర్‌లను విక్రయించవచ్చు. తాజా ఇష్యూ నుండి వచ్చే నికర ఆదాయాన్ని బ్యాంక్ యొక్క టైర్ క్యాపిటల్ బేస్‌ను దాని భవిష్యత్ మూలధన అవసరాలను తీర్చడానికి ఉపయోగించుకోవాలని క్యాపిటల్ బ్యాంక్ ప్రతిపాదిస్తుంది.

ఎస్బిఐ ఆధ్వర్యంలో కళాజాత ప్రదర్శన



విశాలాంధ్ర - ఎటపాక : స్టేట్ బ్యాంకు ఆఫ్ ఇండియా (ఎస్బీఐ) తోటపల్లి బ్రాంచ్ ఆధ్వర్యంలో ఎటపాక మండలంలోని వివిధ గ్రామాల్లో మంగళవారం వివిధ గ్రామాల్లో కళాజాతా నిర్వహించారు. బ్యాంక్లో "పొందగలిగే వివిధ స్కీంలను కళాజాతా " ద్వారా ఆయా గ్రామాల్లో ప్రజలకు 234 స్కీమ్‌లు వివరించారు. ప్రధానమంత్రి జీవనజ్యోతి పథకం, అటల్ పెంక్షన్ తదితర పథకాలను ఈ కళాజాతాలో వివరించారు. ఈ పథకాలను సద్వినియోగం చేసుకోవాలని వారు వివరించారు. రైతులు వ్యవసాయానికి సంబంధించిన ట్రాక్టర్లోనే, గోదెలు కోనుగోలు చేసేందుకు రుణాలు మరియు పిఎం విశ్వకర్మ రుణాలను గూర్చి కళాజాతాలు వివరించారు. ఈ కళాజాతాలో రాజమండ్రి విభూతి బ్రదర్స్ వారు మండలంలోని గన్నవరం, మురుమూరు,నందిగామా తదితర గ్రామాల్లో నిర్వహించారు. అలాగే సైబర్ నేరగాళ్ళతో జాగ్రత్తను వివరించారు. ఈ కళాజాతాలో మ్యాజిక్షో, జానపద గీతాలతోనూ, వీధి నాటికలతో ప్రదర్శించారు. ఈ కార్యక్రమంలో ఎస్బీఐ మేనేజర్ రామక్రిష్ణ సిబ్బంది, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

హెచ్పీసీఎల్ విస్తరణ పనుల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని



విశాలాంధ్ర - మల్కాపురం : పారిశ్రామిక ప్రాంతంలో నిరుద్యోగ యువతకు హెచ్పీసీఎల్ విస్తరణ పనుల్లో ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని కోరుతూ నగర వైకాపా ప్రధాన కార్యదర్శి సరగడం పత్ని రావు ఎల్ అండ్ టి సంస్థ ఉన్నత అధికారి రానా ను కలిసి అసంఘటిత కార్మికుల సమస్యలపై చర్చించారు. ఈ చర్చల్లో భాగంగా స్థానిక నిరుద్యోగ యువతకు పరిశ్రమల్లో 75% ఉద్యోగ ఉపాధి కల్పించాలని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఆదేశాలు జారీ చేశారని కానీ ఇక్కడున్న పరిశ్రమలు తమకేమీ పట్టనట్లు వ్యవహరిస్తూ స్థానిక నిరుద్యోగ యువతకు మొండి చేయి చూపిస్తున్నారని ఇది సరైన పద్ధతి కాదని స్థానిక పరిశ్రమల కాలుష్యం వలన స్థానికంగా నివాసం ఉంటున్న ప్రజలు ఎన్నో ఆరోగ్య సమస్యలతో ఇబ్బందులు పడుతున్నారని అటువంటి కుటుంబాలను ఆదుకోవాల్సిన బాధ్యత యాజమాన్యంపై ఉందని ఇప్పటికైనా ఎల్ అండ్ టి యాజమాన్యం ఎవరి ఒత్తిళ్లకు తలగకుండా సామాజిక బాధ్యతగా స్థానిక యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించాలని రానాను కోరారు. ఈ కార్యక్రమంలో మడక శ్రీను దుర్గాప్రసాద్ పలువురు అసంఘటిత కార్మికులు పాల్గొన్నారు.

డీఆర్‌హెచ్‌పీని దాఖలు చేసిన ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్

విశాలాంధ్ర - విశాఖ సిటీ : ఆధార్ హౌసింగ్ ఫైనాన్స్ లిమిటెడ్ తమ ఐపిఒ కోసం డ్రాఫ్ట్ రెడ్ హెర్రింగ్ ప్రాస్పెక్టస్ ని సెబీ వద్ద దాఖలు చేసింది. ఈక్విటీ షేర్ల తాజా ఇష్యూ రూ. 10000 మిలియన్. రూ. 40,000 మిలియన్ల వరకు అమ్మకానికి ఆఫర్ అందుబాటులో ఉంటు ంది. కంపెనీ నికర ఆదాయాలను కింది వాటి కోసం ఉపయోగించుకోవాలని ప్రతిపాదిస్తోంది. తదు పరి రుణం కోసం భవిష్యత్ మూలధన అవసరాలను తీర్చడానికి, సాధారణ కార్పొరేట్ ప్రయో జనాలు. భారతదేశంలోని అల్పాదాయ గృహాల విభాగం (టికెట్ పరిమాణం రూ. 1.5 మిలియన్ కంటే తక్కువ)పై కంపెనీ దృష్టి సారించింది. ఇది రెసిడెన్షియల్ ప్రాపర్టీ కొనుగోలు మరియు నిర్మాణం కోసం రుణాలతో సహా తనఖా-సంబంధిత రుణ ఉత్పత్తుల శ్రేణిని అందిస్తుంది. ఇది సెప్టెంబరు 30, 2023 నాటికి 91 సేల్స్ ఆఫీసులతో సహా 471 శాఖల విస్తృత నెట్‌వర్క్‌ను కలిగి ఉంది.

సీతారాం జిందాల్‌కి పద్మభూషణ్



విశాలాంధ్ర - విశాఖ సిటీ : దాతృత్వం, ఆరోగ్య సంరక్షణ రంగాలలో విశిష్ట వ్యక్తి అయిన డాక్టర్ సీతారాం జిందాల్‌కు ప్రతిష్టాత్మక పద్మభూషణ్ పురస్కారం లభించింది. అతని అసమానమైన దాతృత్వ ప్రయత్నాలలో, ముఖ్యంగా నేచర్‌క్యూర్ రంగంలో ఆయన అందించిన ముఖ్యమైన తోడ్పాటుకు ఈ ప్రశంసలు ఆపాదించబడ్డాయి. డ్రగ్‌లెస్ థెరపీకి డా. జిందాల్ చేసిన అద్భుతమైన కృషి మరియు జిందాల్ నేచర్‌క్యూర్ ఇన్‌స్టిట్యూట్ (జే ఎన్ ఐ) స్థాపన అతనికి ఈ గౌరవప్రదమైన గుర్తింపును తెచ్చిపెట్టాయి. డాక్టర్ జిందాల్ యొక్క అవిశ్రాంత ప్రయత్నాలు ఔషధ రహిత వైద్య రంగాన్ని గణనీయంగా ప్రభావితం చేశాయి. ఉబ్బసం, మధుమేహం, రక్తపోటు, కీళ్ళనొప్పులు మరియు కొన్ని రకాల క్యాన్సర్ కేసులతో సహా వివిధ వ్యాధుల చికిత్సలో ప్రత్యేకత కలిగిన ప్రపంచ-స్థాయి సదుపాయంగా జే ఎన్ ఐ ని ఆయన తీర్చిదిద్దారు. 550 పడకలను కలిగి ఉన్న ఈ సంస్థ, తమ ఆరోగ్య సమస్యల కోసం ఔషధ రహిత ప్రత్యామ్నాయాలను కోరుకునే వారికి ఆశాజ్యోతిగా మారింది. దీనితో పాటుగా, డాక్టర్ జిందాల్ అనేక స్వచ్ఛంద కార్యక్రమాలను నిర్వహించారు,

సుందరపు సతీష్‌ను కలిసిన మాడుగుల నాయకులు

విశాలాంధ్ర - వి.మాడుగుల : ఉత్తరాంధ్ర వ్యవహారాల ముఖ్య అధికార ప్రతినిధిగా నియమితులైన సుందరపు సతీష్‌ను మాడుగుల మండల జనసేన పార్టీ నాయకులు మంగళవారం విశాఖలోని ఆయన పార్టీ కార్యాలయంలో కలిశారు. ఈ సందర్భంగా పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు.

సమాజంలో ఆర్థిక అసమానతలు రూపు మాసిపోవాలి



విశాలాంధ్ర - పద్మనాభం : సమాజంలో అసమానతలు రూపు మాసిపోవాలని అఖిల భారత మానవ హక్కుల సంఘం అధ్యక్షుడు కొత్తలి గౌరి నాయుడు తెలిపారు ఈ సందర్భంగా స్థానిక విలేకరులతో మాట్లాడుతూ ప్రస్తుత సమాజంలో ఆర్థిక అసమానతలు తీవ్ర స్థాయికి చేరుకున్నాయని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. భారతదేశానికి స్వాతంత్రం సిద్ధించి సుమారు 77 సంవత్సరాల పూర్తయినప్పటికీ దేశంలో పేదల తీరుతెన్నులు ఏమాత్రం మారలేదని ఆవేదన వ్యక్తం చేశారు. పేదోడు పేదోడుగానే సమాజంలో మగ్గిపోతున్నారని అన్నారు. ఎన్ని ప్రభుత్వాలు మారినా దేశంలో అలాగే రాష్ట్రాల్లో పేదరికాన్ని రూపుమాపేందుకు ప్రభుత్వాలు ఎటువంటి ప్రణాళికలు రూపొందించకపోవడం సిగ్గుచేటని ఆయన ఆగ్రహం వ్యక్తం చేశారు. ఎమ్మెల్యే కొడుకు ఎమ్మెల్యేగా, ఎంపీ కొడుకు ఎంపీగా, ముఖ్యమంత్రి కొడుకు ముఖ్యమంత్రిగా వారసత్వంగా దినదినాభివృద్ధి చెందుతున్నారని అలాగే చివరికి సినిమా పరిశ్రమలో ప్రముఖ హీరో కుమారుడు కూడా హీరోగా రాణిస్తున్నాడని అయినప్పటికీ సమాజంలో బడుగు, బలహీన, పేద, మధ్యతరగతి కుటుంబాలకు చెందిన ప్రజల జీవన స్థితిగతులు ఏమాత్రం మారడం లేదని ఆయన ఎద్దేవా చేశారు. గ్రామస్థాయి నుండి ఎమ్మెల్యే, ఎంపీ స్థాయికి చెందిన వ్యక్తులు తమ స్వప్రయోజనాల కోసం కాలానుగుణంగా పరిస్థితులు దృష్ట్యా పూటకు ఒక పార్టీలు మారుతూ వారికి వారే ఎదుగుదలను ఆశిస్తూ, పేద ప్రజల జీవన స్థితిగతులను పట్టించుకోక పోవడం ఇందుకు ఇది ఒక ఉదాహరణ అని మండిపడ్డారు.

ప్రేరణ" జాబ్ మేళాకు విశేష స్పందన.. వందల సంఖ్యలో తరలివచ్చిన యువతి

విశాలాంధ్ర - చింతపల్లి : ప్రేరణ జాబ్ మేళాకు విశేష స్పందన వచ్చిందని, ఈ జాబ్ మేళాతో మన్య ప్రాంత యువతులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు వచ్చి వారి కుటుంబాలకు స్వయం ఉపాధి లభించడం ఖాయమని స్థానిక ఏఎస్పి ప్రతాప్ శివ కిషోర్ అన్నారు. అల్లూరి జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు చింతపల్లి డివిజనల్ పోలీస్ అధికారి ప్రతాప్ శివ కిషోర్ సూచనల మేరకు స్థానిక సీఐ రమేష్, ఇన్చార్జి ఎస్ఐ వెంకటరమణ ఆధ్వర్యంలో ప్రశాంతి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూషన్ సహకారంతో టాటా ఎలక్ట్రానిక్ సంస్థ సంయుక్తంగా నిర్వహించిన ప్రేరణ జాబ్ మేళా ద్వారా ఉద్యోగ, ఉపాధి అవకాశాలకు వందల సంఖ్యలో యువతులు హాజరై దరఖాస్తు చేసు కున్నారు. ఈ



కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా విచ్చేసిన ఆయన మాట్లా డుతూ మన్య ప్రాంత యువ తులకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు ప్రశాంతి ఎడ్యుకేషన్ ఇన్స్టిట్యూట్ ముందుకు రావడం శుభ పరిణామమని అన్నారు. టాటా ఎలక్ట్రానిక్ సంస్థ అధినేత గోపక్ కుమార్, ప్రశాంతి డిగ్రీ పాలిటెక్నిక్ కళాశాల ప్రిన్సిపాల్ ప్రసాద్ రావు ల సమక్షంలో మంగళవారం నిర్వహించిన జాబ్ మేళా కు సంబంధించి గడచిన నాలుగైదు రోజులుగా వివిధ మాధ్యమాల ద్వారా నిర్వహించిన ప్రచారానికి స్పందించిన యువతులు వందల సంఖ్యలో వచ్చి దరఖాస్తులు చేసుకోవడం హర్షనీయమన్నారు. ఇటువంటి సదవకాశాలను మన్య ప్రాంత యువతులు అందిపుచ్చుకోవాల్సిన ఆవశ్యకత ఎంతైనా ఉందని, ఇటువంటి మంచి అవకాశం మరో మారు రాకపోవచ్చునని, కనుక వచ్చిన అవకాశాలను అందిపుచ్చుకొని ముందుకు సాగాలని ఆయన పిలుపునిచ్చారు.. ఈ కార్యక్రమంలో జీకే వీధి సిఐ అశోక్ కుమార్, జీకే వీధిలో నూతన సీఐగా నియమితులైన బి అప్పలనాయుడు, జీకే వీధి ఎస్సై అప్పలసూరి, మంప అదనపు ఎస్ఐ దేముడు, ప్రశాంతి ఎడ్యుకేషనల్ ఇన్స్టిట్యూట్ ప్రతినిధులు, గ్రామ మహిళా సంరక్షకులు, పోలీసు సిబ్బంది, వందల సంఖ్యలో యువతులు పాల్గొన్నారు.